"NOT BY WRATH, BUT BY LAUGHTER, DO WE SLAY. COME! LET US SLAY THE SPIRIT OF GRAVITY"

NIETZSCHE
(Thus spake zara thustra)

## భర్తకోసం కావడి పెట్టెలోంచి తీసిన పంచె, లాల్చీ పందిరి మంచం దండె మీద విసురుగా పడేసింది చిట్టెమ్మ.

అంతవరకూ పందిరి మంచం కింద పడుకునివున్న బొబ్బిలి చిట్టెమ్మను గమనించి గతుక్కుమంది. లేచి విల్చుని, వంగి బయటకి వచ్చింది. గదిలోంచి బయటకు వెళ్తే గుమ్మం దగ్గిర ఆగి చిట్టెమ్మ కేసి చూసింది

"ఏవండోయ్! తవరింకా తెవల్లేదేం? తొందరగా నలుగు బెట్టుకుని స్నానం జెయ్యండి. పంచె, గించే కట్టి, చెమలా, గిమలా చుట్టి తయార్ అవండి. ఈ లోపల మీ రాజుగారు కూడా తయారై పోతారు. ఊరిమీదకి బయలు దేరేటైం అయిపోయిందిగదా. బయలుదేఱండి. బుక్కెడాల వేళకి మాత్రం ఇద్దరూ టంచనుగా వచ్చేయండి. వేళకి తినకపోతే ఆరోగ్యాలు పాడై పోతాయి" అన్నది చిట్టెమ్మ.

# వీరబొబ్బిలి

## కె.ఎన్.వై. పతంజలి

అందులోని వెటకారం బొబ్బిలికి అర్థం అయింది. నా వంటిమీద బంగారం లాంటి జూలుంది. నా చెవులే చక్రవర్తి పగిడీలోని తురాయిల్లాగుంటాయి. నాకేం ఖర్మ! పంచెగట్టుకుని చెమలా జుట్టుకునే ఖర్మ నాకేమిటి?- అని బయటకే అనేద్దామని అనుకుందిగానీ చిట్టెమ్మ నోట్లో నోరు పెట్టడం 'మన తరవా?' అనుకుని గదిలోంచి బయటకి వచ్చేసింది బొబ్బిలి.

అయితే నడిచినప్పుడు దర్పానికి పోతే చిట్టెమ్మ చేతికి ఏది దొరికితే దాంతోనే కొట్టేస్తుందని తెలిసి తోక బాగా కిందకి దించి మర్యాదగా నడిచింది.

ఈ మధ్దిన మరీ దారుణం అయిపోయింది.... మరీ ఏ వూర కుక్కనో కసిరేసినట్టు కసిరేస్తోంది చిట్టెమ్మ...'పరిస్థితి ఇలాగే వుంటే ఎప్పుడో ఒకరోజు పకీర్రాజునే పెదవావిట్లో నిలదీసి అడగవలసిన నాలుగు ముక్కలూ అడిగేస్తాను. నాకేటి బయ్యం'- అనుకుంటూ బొబ్బిలి నాలిగిళ్ళ వాకిట్లోకి వచ్చి నిల్చుంది.

'ఫకీరు బావా! ఫకీరు బావా!' అనే పిలుపు తూర్పు వాకిటి నుంచి వినిపించింది.

బొబ్బిలి తూర్పు నడవలోకి వచ్చి కిటికీలో నుంచి బైటకు చూసింది.

తూర్పు వాకిటిలో వున్న రాతి అరుగు మీద ఒకకొత్త మనిషెవరో కూర్చున్నట్టు కనిపించింది. బొబ్బిలికి పోయిన ప్రాణాలు లేచి వచ్చినట్టయింది. తోక దానంతట అదే నిటారుగా లేచిపోయింది.

కొంపలో ఎలాగూ గౌరవం లేదు.... కొత్తవాళ్ళయినా జడుసుకొని భయం.భక్తి ప్రదర్శిస్తే అదే చాలు .. జాతికుక్క జన్మ ఎత్తినందుకైనా ఆమాత్రం గౌరవం పొందాలి— అనుకొని అది గంభీరంగా నడుస్తూ నడవదాటి తూర్పు వాకిటిలోని కొవ్వురాతి గచ్చుమీదకు వచ్చింది.

అరుగుమీద మనిషికేసి అది చూడలేదు. ఆ మానవుడు తననే కన్నార్పకుండా చూస్తున్నాడని దానికి తెలుస్తూనే వుంది తూర్పు వాకిటికేసి చూస్తున్నట్టు నటించి ఊపిరి బిగబెట్టి ఛాతీ పొంగించింది బొబ్బిలి. చెవులురిక్కించి, వెన్నెముక విల్లులాగ వంచి, మూపుమీద నల్లని జూలంతా రిక్కించి, గచ్చుమీద పాకురుతున్న ఎర్రచీమని చూసి గుర్రుమన్నది. కోరలు



బైటపెట్టి ఆ చీమని భయపెట్టాలని చూసింది.

తరువాత అప్రయత్నంగా తిరిగినట్టు అరుగుకేసి తిరిగింది.

అంతవరకు అరుగుమీద చేరబడి, కుడికాలు కింద అన్చి, దానిమీద ఎడమకాలు షోకుగా చేర్చి కూర్చున్న కొత్త మనిషి బొబ్బిలి ఆర్భాటం చూసి ఎందుకైనా మంచిదని కాలు మీది కాలు తీసేసి సాధ్యమైనంతవరకు స్నేహపూర్వకంగా కనిపించడానికి ప్రయత్నించాడు.

అతని కళ్ళు తన కళ్ళతో కలిసీ కలియగానే బొబ్బిలి గుర్రుమంది. కోరలు చూపించి వంటిమీద జూలంతా నిక్కపొడుచుకొనేటట్టు చేసింది.

అరుగుమీద మనిషి దగ్గర్నుంచి దానికి భయం వాసన వేసి ఉత్సాహంతో పొంగిపోయింది.

అరుగుమీది పెద్దమనిషి రెండు కాళ్ళూ అరుగుపైకి లాక్కుంటూనే ఎందుకైనా మంచిదని ఓరకంట వెనక్కి చూశాడు.

అరుగుని ఆనుకుని చెక్కుసున్నం జారిపోయిన గోడ కంటబడింది. అది తగినంత ఎత్తుంది.

'ఫకీరు.... బావా. బావా!' అని ఆ కొత్తమనిషి కాస్త కంగారుగానే పిలిచాడు.

శబాష్.... ఇన్నాళ్ళకి ఒకడు దొరికేడు-చూపిద్దాం మన తడాఖా అనుకొని బొబ్బిలి అరుగువైపు మరోరెండు అడుగులు వేసింది.

కొత్తమనిషి లేచి అరుగుమీద నిల్చున్నాడు అతని కాళ్ళ దగ్గిర కాన్వాసు బేగొకటివుంది.

"ఛీ.... ఛీ.... ఫో ముండా.... కుక్రిముండా...." అన్నాడతను. బొబ్బిలి ఆ తిట్టుకు చిన్నబుచ్చుకుంది.

ఛీ ..ఆఖరికి రాజుల లోగిళ్ళలో కూడా మర్యాదలు కరువైపోతున్నాయి అనుకుని.

"కాస్త మర్యాదగా మాట్లాడవయ్యా పెద్ద మనిషీ! నేను అల్లాటప్పా కుక్కనుగాదు నా పేరు బొబ్బిలి! వీర బొబ్బిలి!! వినే వుంటావు.... మహాజాతైన, మేలైనకుక్కని. తాండ్ర పాపారాయుడి వారసులింట పుట్టినదాన్ని. అలాంటిలాంటిదాన్ని గాదు. నన్నుచూసి జడుసుకున్నవాళ్ళని ఏమీ చెయ్యన్లే.కూరోచ్చు బియ్యంలేదు" అంది బొబ్బిలి.

అరుగుమీద మనిషి మీసం మీద చెయ్యివేశాడు.

"హా! నాకా? బియ్యమా? నాకు బియ్యమా? ఎవరనుకున్నావు నన్ను జూసి. నేను డెంకాడ పూసపాటి రాచబిడ్డను. ఒంటి పందితో హోరాహోరీ పోరాడి బతికిన వాడ్ని. ఈడెసూరి అంటే నేనే. నేను నిన్ను చూసి జడుసుకోవడమేటి? అపర్తిష్ట." అన్నాడు ఈడెసూరి పౌరుషంగా.

బొబ్బిలికి మండుకొచ్చింది కుక్రి సూరిగాడ్ని తొడబట్టి పీరేద్దునా.... బాబుతో చెప్పుకొంటాడు— అనుకొని ఒక్క ఎగురెగిరి ముందు కాళ్ళు రెండు, అరుగు అంచుమీద పడేలాగ దూకింది. అయితే డెంకాడరాజు మరీ చురుకైనవాడు.


ఒంటితో పోరి బతికినవాడు అందువల్ల అప్పటికే అతను గోడమీదకి ఎగిరేశాడు.


"పోసీ ఇప్పుడు జడుసుకున్నావా లేదా?"

అని వెటకారంగా అడిగింది బొబ్బిలి.

"నీ మొహం.నువ్వు నన్నేం చెయ్యగలవ్?" అన్నాడు డెంకాడరాజు గోడమీద వున్నాను గదా అనే ధీమాతో.

బొబ్బిలి వెనక కాళ్ళు కూడా అరుగుమీద పెట్టి అరుగు





మీద నిల్చుని గోడమీదకి చూసింది.

"నేను వేట కుక్కను. ఈ గోడ నాకొక లెక్కకాదు. పెద్ద పెద్ద చెట్లే అవలీలగా ఎక్కిపోగల్ను. కావలిస్తే మా గోపాత్రుడ్ని భోగట్టా చెయ్యి. నేను నిన్నేం చెయ్యను. భయపడినట్టు ఒప్పేసుకుని దిగిపో" అంది.

డెంకాడ సూరిబాబు గోడమీదే చతికిలబడి కాలుమీద కాలువేశాడు. "నేను దిగను. నాకిక్కడే నచ్చింది"

"నేనూ గోడెక్కితే...."

"నువ్వూ గోడెక్కితే నేను ఇల్లెక్కిపోతాను. నాతో నువ్వెక్కడ పోటీ పడగలవు? అయితే నిన్ను చూసి భయపడి పోతున్నాననిమాత్రం అనుకోకు....నీ అంతస్తెక్కడ నా అంతస్తెక్కడ? నువ్వు కుక్క ముండవి. నేను జాతైన మనిషిని. అందులోను పూసపాటి ఇంటి బిడ్డను. నీతో సమాన స్థాయిలో నిలబడ్డం నాకు నామోషీగాబట్టి నీ కంటె ఎత్తులో నిలబడాలని గోడెక్కాను.... బోధపడిందా?"

"నాకీ లోగిట్లోనూ. ఈ ఫిర్కాలోనూ ఎంతో పేరుందో నీకు తెలీనట్టుంది. ఇంట్లో మా ఫకీర్రాజుగారు లేకపోతే పడకుర్చీలో ఎవరు పడుకుంటారో తెలుసునా? నేనే ఇందాక మా చిట్టెమ్మ నన్ను గ్లాస్కో పంచె కట్టుకుని. లాల్చీ తొడుక్కుని. జరీ కండువావేసుకుని. కుచ్చుపాగా జుట్టుకోని అలాగ పెదదావిట్లోకి వెళ్ళిరమ్మన్నాది. అంత మర్యాదగా. అభిమానంగా. గౌరవంగా జూసుకుంటారన్న మాట నన్ను. నాకూ. ..ూ సావత్యం ఏమిటి?" అన్నది బొబ్బిలి.

"ఎవరోయి. ఎవరది" అంటూ ఫకీర్రాజు నడవలోంచి బయటకొచ్చేసరికి బొబ్బిలికి ఉత్సాహ భంగం జరిగిపోయింది.

బైటకొచ్చిన ఫకీర్రాజు గోడమీద ఈటి సూరిబాబును చూసి సంతోషంగా నవ్వేడు. "ఏవోయి బావా! ఏవోయి.... బహుకాల దర్శనం....బహ్హుకాల దర్శనం. అదేవిటి గోడెక్కి కూర్చుండిపోయావు. లోపలికి రాకుండా....పిలవకుండా....దిగు దిగు" అన్నాడు.

సూరిబాబు బీడీ ముట్టించి ముక్కుగుండా పొగవొదుల్తూ చూపుడు వేల్ని బొబ్బిలికేస చూపించాడు.

ఫకీర్రాజు గలగలా నవ్వేడు.

"అది మాట్ల కుక్కేగానీ కాట్ల కుక్క గాదోయి సూరిబావా.... విగ్రహం జూసి సంతోషించవలసిందే. ఎందుకు కొరగాదు. తిండి దండుగ" అన్నాడు ఫకీర్రాజు.

సూరిబాబు బొబ్బిలికేసి చూసి వెటకారంగా నవ్వేడు.

"కుక్క ఎంతుందో దాని గుండెకాయ కూడా అంతే వుంటుంది. దీనికి మళ్ళీ అడివి పంది మాంసం అంటే భలే



ఇష్టం. నువ్వు పందిని చంపి దిట్టంగా మసాలా వేయించి కూరొండి పెట్టించు. ఒంటిపంది చట్టంతా ఒకర్తే తినేస్తుంది. అయితే వేట పొలంమీద ఒంటి పంది దీని కంటపడ్డానికి వీలు లేదు. పదిందో దగ్గర ఏ చెట్టుంటే ఆ చెట్టెక్కేసి ఆ ఒంటి పంది కనుచూపు మేరల్లో లేకుండా వెళ్ళిపోయేవరకు దిగదు. అంత జాగర్తయిన కుక్క.ఆరోగ్యం మాత్రం మా జాగర్తగా కాపాడుకుంటుందిలే చూస్తూ ఎలాగుందో? చూస్తాను చూస్తాను.ఎప్పుడో తిక్కరేగితే మాతెలకలి గురవయ్యున్నాడు వాడికి ఇచ్చేస్తాను. ఎనుబోతు బాసంది గదా నూనిగానుగ లాగడానికైనా పనికొస్తుంది" అనేవాడు ఫకీర్రాజు.

బొబ్బిలి తలకొట్టేసి 'దెంకాడ సూరిగోడి కాళ్ళకాడ పెట్టేసి' నట్టుంది. దాని కళ్ళలో నీళ్ళు సుళ్ళు తిరిగాయి.

కనీసం వరాయి మనిషి దగ్గరన్నా పిసరంత మర్యాదగా చూడగూడదేటోయి ఫకీరూ. నీ కుక్క పరువుబోతే నీ పరువు పోయినట్టుగాదా? మన ఇంటిగుట్టు చాటేసినట్టుగాదా? ఏం బుద్ధి తక్కువ మనిషివోయి. ఎంత పని జేసేవోయి ఫకీరూ. వీరబొబ్బిల్ని పట్టుకొని గానుగ లాగడానికి పని కొస్తాదని అనీడానికి నీకు నోరెలాగ వొచ్చిందయ్యా ఆశ్రితుల పరువు మర్యాదలు బంధువుల దగ్గిర తీసిడం నబువేనేటోయి. అందులోనా నన్ను చూసి ఉడుసుకున్న వాడి దగ్గిర నా పరువు తీసేసేవుగదా.... నేను నీలాంటి పరువుతక్కువ పనులకి ఎన్నడైనా ఒడి గడుదునా? ఇస్కోమంటే ఇస్కోమన్లేనా? ఛీ అంటే తిరిగి ఛీ అన్లేనా? తలుచుకుంటే నిన్ను నవ్వులపాలు జెయ్యలేనా? కానీ నాకు నీతీ జాతీ వున్నాయి. ఛీ ఏం మనిషివోయి...నిన్ను నమ్ముకుని నీ దగ్గిర అభిమానంగా మెలగటం నా బుద్ధి తక్కువ-అనుకుంటూ బొబ్బిలి అరుగు దిగి తూర్పు వాకిటిలోంచి బైట ఆవరణలోకి వచ్చింది.

దానికి ఒళ్ళు చచ్చినట్టుగా వుంది. నీరసంగా నడుస్తూ ఓ మూల ప్రహరీకి ఆనుకొని వున్న సన్నాకుల మామిడిచెట్టు కిందకి చేరుకుంది.

ముందుకాళ్ళతో కసిగా మట్టిని చెల్లాచెదురుచేసి ఓ గుంట తయారు చేసుకుని అందులో కూలబడింది ముందు కాళ్ళమీద మూతి ఆన్చి పడుకుంది.

## విలువ



నేడు
మంచితనపు విలువ
వాడిన కలువ
నేడు
మానవత్వపు విలువ
మేకులు కొట్టిన శిలువ
నేడు
మానిని విలువ
రాక్షసత్వం లాగిన వలువ
మళ్ళీ మనిషి
అగ్నిపుట్టని వ్యవస్థలోకి
అచ్ఛాదనలేని అవస్థలోకి.

—శిఖామణి

—నేనే ఈ ఇంట్లో లేకపోతే ఈ కొంపకి కళేమిటి? కొంప పాడుపడి పోతున్నా, నేనంటూ ఒక కుక్కని సింహం లాగ తిరగాడుతున్నాను గాబట్టి సరిపోయింది. ఇప్పుడీ కొంపకి పెద్దదిక్కు నేనుగానా? నన్ను బట్టి ఫకీరుకి ప్రతిష్ఠా. అతడిని బట్టి నాకు అవమానమా? ఛీ...ఛీ....యావైనా సరేగానీ ఈ రాజు మీద ఆ గోపాత్రుడు నయం. మాబమీద విశ్వాసంగా వుంటాడు. చిన్న సంసారి అయిపోయాడు. భోజన సదుపాయం సరిగ్గా వుండదని గానీ లేకపోతే వాడి ఇంటికే పోయి వుండనా! నన్ను చూడ్డానికి అక్కడికీ ప్రజలు తీర్థప్రజలాగ వచ్చేవారు గాదా. అప్పుడు ఈ ఫకీరోడి కొంపకేసి ఎవడైనా కన్నెత్తి అయినా చూస్తాడా అని అనుకుందది.

పసుపురంగు రెక్కలమీద కెంపుల, కెంపుల చుక్కలున్న, నల్ల చారలున్న ఓ సీతాకోకచిలుక మామిడి కొమ్మల్లోంచి ఎగిరొచ్చి బొబ్బిలి ఎడమ చెవి మీద వాలింది. బొబ్బిలి చెవి విదిల్చితే లేచిపోయి మళ్ళీ అక్కడేవాలింది.


బొబ్బిలి చిరాకుగా మళ్ళీ ఆ చెవి కదిలించింది.

ఆ సీతాకోకచిలుక మళ్ళీ ఎగిరిపోయి అప్పటికప్పుడే వనున్నట్టు తిరిగొచ్చి ఈసారి ఏకంగా బొబ్బిలి నొసటి మీద వాలింది.

బొబ్బిలి కోపమంతా దానిమీదకి మరలిపోయింది.కాలితో నుదుటిమీద కోపంగా కొట్టి గోటితో సీతాకోకచిలుక వాలిన ప్రదేశాన్ని గీరేసింది.

కానీ సీతాకోక దాన్ని తప్పించుకొని బొబ్బిలి కళ్ళ ముందరే పల్లటీలు కొట్టడం మొదలు పెట్టింది. దాని కేసి కోపంగా నిప్పులు కక్కుతూ చూసి

—దరిద్రగొట్టు ముండా....పురుగుముండా....దెయ్యపు



ముండా. మళ్ళీ నా మీదవాలు చెప్తాను. చెమడాలు ఎక్కదీసే స్తాను. చూద్దురూ, ఎలాగుందో అసియ్యంగా మచ్చలూ అదీను అనుకుంది బొబ్బిలి.

* * *

డెంకాడ సూరిబాబుతో కలసి కాసేపటి తర్వాత ఫకీ రాజు ఎక్కడికో బయలుదేరడాన్ని బొబ్బిలి సన్నాకుల చెట్టు కింద నుంచే గమనించింది.

'బొబ్బిలీ.... బొబ్బిలీ....' అని ఫకీర్రాజు పిలిచాడుకి మామూలప్పుడయితే బొబ్బిలి మొదటి పిలుపు వినిపించేసరికి దూసుకు పరిగెత్తి వెళ్ళేది. కానీ ఫకీర్రాజు మీద దావి. గౌరవం పోయి గంటన్నర అయింది. అందువల్ల అది ఆ గుంట లోనుంచి కదల్లేదు.

'బొబ్బిలీ....' అని కాస్త గట్టిగా పిలిచాడు ఫకీర్రాజు.

—నాతో నీకేం పనయ్యా....వెళ్ళెళ్ళు....ఆ చుట్టపోడు న్నాడు గదా. వాడ్ని వెంటేసుకుని తిరుగు. కులమా,విశ్వాసమా అనే సమస్య వొచ్చినప్పుడు నువ్వు కులాన్నే ఎంచుకున్నావు. నీ బుద్ధి కనిపెట్టలేనంత అమాయకురాల్నిగాను. మనిద్దరి సావాసం ఈ పొద్దుతోసరి. నేన్నీ పక్కన లేకపోతే నువ్వు ఉడతలు పట్టేవాడిలాగుంటావు. ఆ సంగతి తెలుసుకోలేక పోతున్నావు- అనుకుని ఫకీర్రాజు కేసి విస్ఫారంగా చూసింది బొబ్బిలి.

మరోసారి పిలిచి కుక్క ఎక్కడా కానరాక పోవడంతో ఫకీర్రాజు సూరిబాబుతో కలిసి వెళ్ళిపోయాడు.

ఉడుకుమోత్తనంతో రెచ్చిపోయింది బొబ్బిలి.

-చూశావా.... చూశావా? అంత ఖాతర్ లేకుండా పోయిందన్న మాట అయ్యో మన బొబ్బిలి రాలేదే. ఎక్కడుండి పోయిందో ఏవిటో అని వెతికావా? లేదే. మొక్కుబడి కోసం రెండుసార్లు అల్లల్లాగ పిల్చి నీ దారిన నువ్వుపోతావా? రేపొద్దున ఏ వేటలోనో నాకు ఏ కాలో, కీలో విరిగిపోయి మూలబడితే నాగతి ఇంతేగదూ. ఆరోగ్యంగా వున్నప్పుడే నన్నింత నిర్లక్ష్యం చేస్తున్నావు. మూలబడితే నా గతేమిటి? ఇలాంటి ముందుచూపుతోనే నేను ఒంటి వంది జోలికి పోను. నాకు తెలీదా నీ సంగతి. నాకు తెలీదా. హు.... నేనంటే నీకు అంత ఖాతర్ లేనప్పుడు నీలెక్క నాకేమిటి?


అలిగింది బొబ్బిలి. పీకపోయినా ఆ ఇంటి పచ్చిమంచి నీళ్ళయినా ముట్టకూడదని గట్టిగా నిర్ణయించుకుంది.

ఫకీర్రాజింట్లోనే వుంటున్న తోటి కుక్కలు వచ్చి మర్యాదగా పలకరించినా బొబ్బిలి కదల్లేదు.

అది వాటిని అంతకు ముందు కూడా ఎప్పుడూ ఖాతరు చెయ్యలేదు. ఫకీర్రాజు లాంటి రాజుల్నే బేఖాతరీగా చూసిన నాకు మీరంటే లెక్కా, జమా అన్నట్టుగా వుండేదది.

తొమ్మిదిన్నర అయ్యేసరికి కందా ఇంట్లోంచి పోలుగు పిట్టల మాంసం కూర వాసన ఘాటుగా వీచింది.

నా కాళ్ళమీద పడి ఫకీరు బతిమాల్తే తప్ప దుమ్ము పిసరయినా వంటకింక పెడతానా- ఛా. పీకపోయినా! నేను బొబ్బిల్ని. జాతైనా కుక్కని. మాటంటే మాటే—




పది గంటలకి ఫకీర్రాజూ, ఈటి సూరీ తిరిగి వచ్చేసేరు. బొబ్బిలి పౌరుషంగా పడుకున్న చోటునుంచి కదలేదు. అలాగ మరో అరగంట చూసింది.

ఈ పాటికి వడ్డన్లయి వుంటాయి. ఫకీరు పిట్టమాంసం దొబ్బితింటూ వుంటాడు. దుమ్ములు, ఎముకలూ వేరే గిన్నెలో పడేస్తూ వుంటాడు.

కానీ నేను వాటికి కన్నెత్తయినా చూస్తానా? కనీసం ముట్టితో మూచూడను నా దగ్గిరా ఫకీరు వేషాలు.


నా పౌరుషం జగమందరికీ తెలుసు.

ఫకీరూ, చిట్టెమ్మా, పెదసావిట్లోని పెదరాజులూ వచ్చి బతిమాలాలి- కాళ్ళా వేళ్ళా పడాలి.

అప్పుడు తింటాను.

తిండి దండగని కదూ అన్నాడు. అంటే తప్పక చేరేననుకుంటున్నాడు గావోసు ఫకీరు. నాకు భుక్తికి లోవమేమిటి?

మనం కష్టపడి వేటజేసి తేవడమేమిటి. రాజులు దొబ్బి తినడం ఏవిటని పందుల్ని పట్టడం లేదుగానీ- నాకే భోజనం



# ఏటి ఒడిలో కొబ్బరితోట

వంక వంకల ఒయ్యారాలతో
తల్లిలా పవళించిన యేటి ఒడిలో
నిటారుగా నిలచిన కొబ్బరితోట....
రేగిన జుత్తుతో ఊరికే మారాం చేసే
పిల్లవాడి వెర్రి ఊగిసలాట....
రేపు సాయంత్రానికి తిరిగి వస్తానని
వెళ్ళిన ఆయనింకా తిరిగిరాలేదు
పరిగెడుతూనే వుంది జాలిలేని జాబిలి జింక !
వెలవెలలాడుతూ మూలుగుతోంది పూరిపాక...
ఎన్ని నేడులు నిన్నల్లో కలిశాయో ?
ఎన్ని అస్తమయ కిరణాలు యేటిలో మునిగాయో ?
కొబ్బరిచెట్లపై కాకిగూళ్ళు
ఎన్ని కోకిలల్ని కోపంతో తరిమాయో ?
నిన్నటి వరకూ చెవులే ఉండేవి గోడలకు
ఇరుగు గుండెల ఇరుకు వేదనలను
పొంచి పొంచి రిక్కించుకొని చెవులు
మచ్చరంగా వినేది పొరుగు గోడలు....
ఇప్పుడో మొండిగోడలకు మొలిచాయి నోళ్ళు
ఎర్రగా చంద్ర నిప్పులు క్రక్కే నోళ్ళు
ఆబగా నాలుకలు వ్రేలాడేసే నోళ్ళు....
శత్రువులకు గంగవెర్రులెత్తించే కోపిష్టి నోళ్ళు...
తనకేం కావాలో బాబుకింకా తెలియదు
ఎందుకు మారాం పెడతాడో తనకీ తెలియదు
ఆయన మాత్రం సూర్యాస్తమయంలో
తళతళలాడుతూ ఎర్రగా వస్తారని ఆశ....
వొంపు వొంపుల యేటి మడతలలో
కొబ్బరి తోటలో కృశిస్తూన్న పూరిపాక
ఏటికి యీ ఒడ్డున ఇరుల పొదలు–
ఆ ఒడ్డున మెల్లగాపాకే వెలుతురు తొరకలు
అవును సుమీ ఈ కొబ్బరి తోటలోనే
తన తొలి యౌవనస్వప్నం జారిపోయింది
దిశలా విశాలంగా విరిసిన దిరిసెన చెట్టు
తన కోసం దాచుకొన్న శిరీషం రాలిపోయింది
వెదగ్గా వెదగ్గా దొరికాదు వీసు
చుట్టు చెంగావి సన్నచీరలు గతించాయి
మొరటుగా కరుకుగా ముతక చీరలు బరికాయి
ఎదిగిప కొద్దీ వీడికి దినమంతా ఏడుపులే మిగిలాయి
నిన్న సాయంత్రం అస్తమించిన సూర్యుడు
రేపటి వేకువకైనా ఉదయించకపోడని
రాత్రంతా కళపెళలాడే నెలయేరులా
కలల్ని ముందుకే విసురుతోంది జవరాలు....

—సోమసుందర్

కావాలంటే అలాగ బంజరుకెళ్ళి ఓ కొండగొరినో, దుప్పినో, ఒంటి పందినో, సింహాన్నో పట్టి, పూటకొకదాన్ని తినలేనా ?

మంచి రానకొడుకుని చేరదీస్తే పులావు జేయించుకు మరీ తినొచ్చు.

మహారాజశ్రీ బొబ్బిలికి లోటేమిటోయి ?

మరో అరగంట పోయినా పిలుపు రాలేదు.

ఆకలాకటి గట్టిగా వేస్తోంది.

నేనీ చెట్టు కింద వున్నానని ఫకీరుగాడికి తెలుసో తెలీదో.

—అసలు అలిగినట్టయినా తెలుసోలేదో?

తెలీకపోతే వొచ్చి బతిమాలరు గదా.

భోజనాలయిపోయి గిన్నెలుగానీ కడిగీసేరంటే చాలా నష్టం జరిగిపోతుంది.

లేచి నిలబడి ఒళ్ళు దులుపుకుంది.

అసలు ఒకడు మనని భోజనానికి రమ్మని పిల్చేదేటి?

ఈ ఇల్లు నాదిగాదా?

నాకు హక్కులేదా?

నెమ్మదిగా నడుస్తూ తూర్పు సోపాలోకి వచ్చి కిటికీ ఒడ్డున కూచుంది.

కనీసం పిలిస్తే చాలు.

పిలవటం అంటే బతిమాలటం కాదా?

కాని పిలుపురాలేదు ఆకలి చూస్తే థంచేస్తుంధి

పోలుగుల దుమ్ములు బాగుంటాయి.

చిట్టమ్మ నోరు మంచిది గాదు కానీ వడ్డనలో లోటు చెయ్యదు.

ఏ మాటకామాట చెప్పుకోవాలి ఫకీర్రాజు మాత్రం దుమ్ములన్నీ ఏరి, తోలుముక్కలు, మాంసం పిసర్లు కూడా వేరేగా ఏరి, లోగిట్లో ఎన్ని కుక్కలున్నా వాటికి పెట్టకుండా ప్రత్యేకంగా నాకే పెడతాడుగద.

అయితే మాత్రం నా మనసు గాయపడతాదని చూసుకోకుండా ఆ డెంకాదవాడిదగ్గిర అంతలేసి మాటలనొచ్చా?

అసలే నాది పెద్దపుటక గదా. పౌరుషానికి మా జాతి పెట్టింది పేరుగదా.

మరో పావుగంటయినా పిలుపురాలేదు.

'నా యింట్లో నన్ను ఒకడు పిల్చేదేటి? అనుకొని బొబ్బిలి లేచి నిల్చుంది.

అసలు పొద్దున ఫకీరు బావా నేనూ కలిసే గదా పోలుగుల వేట జేసేం. మరి అందల నా వాటా పోలుగుల మాంసం నాకు రావొద్దేటి?

దాని సంగతేటి? రావాలా వద్దా?

మరి నా వాటా నేను తీసుకోవటానికి ఏవిటి అడ్డు?

భోజనం అంటే అదేపోయిందని తింటాను గానీ ఫకీరు పిలిస్తే మాత్రం పలకను.

పీకపోయినా వెళ్ళను.

కనీసం తోకైనా వూపను.

చూద్దురు గాని నా పంతం.

పట్టుబట్టేనంటే బ్రహ్మదేవుడు దిగిరావాల్సిందే.


అంత పట్టుదల.

అసలు మా తాత తండ్రులు యెంత పౌరుషంగా బతికేరు. అటు తాండ్రవారికి, చెలికానివారికి, ఇటు పూసపాటివారికి వత్సవాయి వారికి, కాకర్లపూడివారికి పెంకితనంలో ఇంకెవరైనా దీటున్నారా?

వుంటే గింటే మా కుటుంబాన్నే చెప్పుకోవాలి.

కంద ఇంటి వాకిటకు వెళ్ళి స్తంభంపక్క నిల్చుంది.

వంట్రాజు బొబ్బిల్ని చూసి సత్తుగిన్నెలో దానికోసం వుంచిన అన్నాన్ని, దుమ్ముల్ని తీసి స్థంభం పక్కబెట్టి "ఎక్కడికి దొబ్బేసేవే. శానాసేపట్నించి పిలుస్తున్నాను" అన్నాడు.



ఇంటి కుక్కతో గూడా అబద్దాలు చెపుతారోయ్ సూర్రాజూ. అందుకే మీరంటే నాకు సిర్రాకు. పిలిస్తే ఈపాటికి ఎప్పుడో వొచ్చి భోజనం పూర్తిచేసి పడక్కుర్చీలో సగం మధ్యాహ్నం నిద్రచేసేసి వుండనా.... అనుకొంది బొబ్బిలి దుమ్ముముక్క అంది కొరుకుతూ.

* * *

రాత్రి పన్నెండైనా బొబ్బిలికి మనసు శాంతించలేదు. నెమ్మదిగా నడుచుకుంటూ ఇంటి చుట్టూ తిరగటం మొదలు పెట్టింది. ప్రహారీ లోపల చాలా చెట్లున్నందువల్ల బాగా చీకటిగా వుంది. ముందు ఆవరణ తిరిగి పడమటి వాకిలి దాటి పెరటిలోకి వచ్చింది.

నూతి ప్రక్క నంది వర్ధనం చెట్టు ప్రక్కకి వచ్చి ఆగింది. ఏదో వాసనేస్తోంది.

నేలను మూచూస్తూ నడిచి నూతి పళ్ళెం ఎక్కింది.

నూతి పళ్ళెంమీద గచ్చు పగిలిపోయి కింది ఇటుకలు బైటపడివున్నాయి. అలాంటి పగుళ్ళ లోంచి రాత్రికి రాత్రే జానెడు ఎత్తున్న కుక్క గొడుగులు మొలుస్తూ వుంటాయి.

బొబ్బిలి మరో రెండడుగులు వేసేసరికి అలాంటి ఓ కుక్క గొడుగు మీద విలాసంగా కుర్చుని వున్న ఓ దయ్యం కనిపించింది.

ఆ దయ్యం మామూలు మనిషి బొటనవేలంత వుంది. దాన్ని చూసేసరికి బొబ్బిలి కంగారుపడిపోయింది. దానికి తెలీకుండానే మూపునున్న జూలు నిక్కబొడుచుకుంది.

ఒక్క అడుగు వెనక్కువేసి తోక పైకీ గాకుండా, కిందికీ గాకుండా మధ్యస్తంగా వుంచింది.

ఆ దయ్యం బొబ్బిలిని చూసి కాలు మీద కాలు వేసుకుని విలాసంగా నవ్వి—

"భయపడకు.... భయపడకు...." అంది.

దాంతో బొబ్బిలికి చాలా కోపం వచ్చింది.

అది దయ్యంకేసి నిప్పులుకక్కుతూ చూసి 'ఎవర్నువ్వు?'

## మైత్రి

ప్రకృతి-
లేత చిగురులు
తొడిగే సమయంలో
ఎండ మండిపడుతుంటే
ఫెళఫెళల ఆర్భాటంతో-
అంతలో వాన కురిసి
అది పెనుతుఫానై
విరుచుకుపడితే-
అది చాలదా మైత్రికి!

—సుశీల

అని కఠినంగా అడిగింది.

"నేను దయ్యాన్ని. మాది కృష్ణాజిల్లా. నువ్వెవరు?" అని తిరిగి అడిగిందా దయ్యం.

దయ్యం అంటే ఏమిటో, కృష్ణాజిల్లా అంటే ఎక్కడుందో బొబ్బిలికి అర్థం కాలేదు. దాన్ని చూసి దడుచుకోవడమా అనే సందేహంలో పడిపోయింది. ఎందుకైనా మంచిదని.

"దెయ్యం అంటే కుక్కల్ని. జాతి కుక్కల్నిగానీ తినే దానివి కాదుగాదా." అని అనుమానంగా అడిగింది.

'ఛీ' అంది దెయ్యం కుక్కగొడుగు మీదలేచి నిల్చొంటూ.

"ఛీ.... మేం కుక్కల్ని. పందుల్ని తినేరకం కాదు. యేంచక్కా పేడపురుగులు తింటాం" అంది దయ్యం.

బొబ్బిలికి భయం తీరిపోయింది.

'పేడపురుగులు తినేదాన్ని చూస్తే మనకేటి భయం' అనుకుని అది ధీమాగా నూతిపళ్లెం మీద కూచుంది.

"నువ్వెవరు?" అని దయ్యం కుతూహలంగా అడిగింది.

"నేనా.... నా పేరు బొబ్బిలి. ధీర వీర శూర బొబ్బిల్ని."

"దొంగలురాకుండా ఇంటికి కాపలా కాస్తున్నావా?" అని అడిగింది దయ్యం కుక్కగొడుగు మీద నుంచి దూకి తూనీగలాగా ఎగిరి నూతిగట్టుమీద వాలుతూ.

"కాపలావా.... ఛీ. ఛీ ఛీ. నేను కాపలా కుక్కనుగాదు.... కావలా కాయడానికి మరో మూడు కుక్కలున్నాయి. అవి తక్కువ రకం కుక్కలు. నేను జాతి కుక్కను. నేను ఎప్పుడైనా అలా ఒకసారి వేటకు వెళ్ళి వస్తుంటానంతే. నేను వేట కుక్కని." అంది బొబ్బిలి.

వేటకుక్కంటే ఏవిటో, ఆ కృష్ణాజిల్లా దయ్యానికి తేలీలేదు— అదే అడిగింది.

'వేటంటే తెలే తెలీదా?' అని బొబ్బిలి ఆశ్చర్యపోయింది.

"తెలీదే. మా ప్రాంతంలో పోలీసు కుక్కలుంటాయి. కావలా కుక్కలుంటాయి. వీధి కుక్కలుంటాయిగానీ వేట కుక్కల్ని నేనెప్పుడూ చూడే చూడలేదు." అంది దయ్యం.

"వేట కుక్కలంటే కుక్కల్లోకెల్లా మేలైన కుక్కలన్నమాట. అడవులూ, కొండలూ వుంటాయి గదా. అందులో పులులూ, సింహాలూ, అడివి పందులూ, కుందేళ్ళు, ఏనుగులూ, జింకలూ, లేళ్ళు, కొండమేకలూ మొదలైన భయంకరమైన జంతువులుంటాయన్నమాట. మేం వెళ్ళి వాటిని కరిచేసి, కొరికేసి చంపేసి తినేస్తామన్నమాట...."

"పేడ పురుగులో! అడవిలో మంచి పేడ పురుగులు కూడా వుంటాయా?" అని చాలా ఆసక్తిగా అడిగింది దయ్యం.

"పేడపురుగులా! వుంటాయికామోసు.... నేను అలాంటి వాటిని పట్టించుకోను. ఎలుగుబంటి అని ఒకటి వుంటుంది అబ్బ! ఎంత భయంకరంగా వుంటుందో నీకైతే భయంవేస్తుంది. మేం వాటిని కూడా అవలీలగా పట్టేసుకుంటాం నేనైతే...." అని బొబ్బిలి అటూ, ఇటూ చూసింది దగ్గర్లో ఎవరూ లేరని నిశ్చయించుకొని.

"నేనైతే.... వేటకుక్కల్లోకల్లా మేలైన వేటకుక్కనన్నమాట. మొన్న ఆ మధ్య రెండు పులుల్ని మెడ కొరికి చంపేసేను. నేను వేట కొస్తున్నానని తెలిస్తేచాలు అడివంతా హడలిపోతుంది. నేను వేట మొదలెట్టిన తర్వాతే ఏనుగులు భయపడి మా అడివినుంచి పారిపోయాయి అంతకు ముందు భయమూ, భక్తీ లేకుండాతిరిగేవి.... ఉడతలవి మీ ప్రాంతంలో వుంటాయో లేదో గానీ మా ప్రాంతంలో కద్దు. వాటిని పట్టుకోవటం భలే కష్టము . కో నేను అవలీలగా పట్టేస్తాను నేను చాలా గొప్ప వేట కుక్కన్లే" అంది బొబ్బిలి.

"ఓ సారి నిన్ను ముట్టుకొని చూసేదా?" అని కుతూహలంగా అడిగింది దయ్యం.

బొబ్బిలి ఓ పావుక్షణం ఆలోచించి "నా కోరలు ఎంత పదునుగా వుంటాయో చూడు." అంది.

"అమ్మా! నోట్లో వేలు పెడితే కరిచేవా?" అంది దయ్యం.



"అయితే ఏవిటట...." అన్నది దయ్యం ఎగరడానికి సిద్ధంగా నిల్చుంటూ.

"భౌ. భౌ." అన్నది బొబ్బిలి.

## 4

దెయ్యం అలాగ వెళ్ళిపోయిన వెంటనే బొబ్బిలికి పెను సందేహం పుట్టుకొచ్చింది.

"దెయ్యాల్ని మనం తినొచ్చునో లేదో తెలిస్తే బాగుండును. ఉదయం లేచి వంత్రాజును అడిగి తెలుసుకోవాలి. తినొచ్చంటే రేపు రాత్రి రెండో మూడో దెయ్యాల్ని వేటాడి పులావు చేయించుకు తినొచ్చును. అవి కూడా అనుకుంటది.

కాసేపు నూతి చప్టామీద కూర్చుని తరవాతలేచి ఒళ్ళు దులుపుకుంది. చప్టాదిగి వంటింటి పెరటిలోకి వెళ్ళి టక్కున నిలిచిపోయింది.

అదే సమయానికి ఓ మనిషి ప్రహారీ మీద నుంచి కిందకు దూకి బొబ్బిల్ని చూసి బిత్తరబిగుసుకుపోయాడు.

బొబ్బిలి అటువైపు రెండడుగులు వేసి నిదానించి చూసింది.

ఆ మనిషి దగ్గర్నుంచి విపరీతమైన భయం వాసనొస్తోంది. 'ఎవర్నువ్వు?' అని బొబ్బిలి కఠినంగా అడిగింది.


"దొంగ.... దొదొదొంగని" అన్నాడు గడగడా వణికిపోతూ.

తనని చూసి అంతలాగ భయపడిపోతున్న ఆ దొంగని చూసి బొబ్బిలికి ముచ్చటేసింది.

'శభాష్! నువ్వోయి మనిషివంటే....భయపడవలసిందగ్గర భయపడాలి, తగ్గవలసిందగ్గర తగ్గాలి. విజృంభించవలసిందగ్గర విజృంభించాలి. మెచ్చుకున్నానోయి నిన్ను. నా మనసుకు నచ్చావు దొంగా! ఏమి నీ కోరిక? అనుకుని బొబ్బిలి అభయ సూచికంగా తోక వూపింది.

దొంగ దొంగ చూపులు చూస్తున్నాడు గుటకలు మింగుతున్నాడు.

"భయపడకు. నేను కావలా కుక్కను గాదు. వేట కుక్కను నీ కొచ్చిన భయం లేదు.... నిన్ను చంపన్లే." అని నమ్మకంగా చెప్పింది.




"కరవ్వని తెలుస్తోనేవుంది గాని అరవవు గద." అన్నాడు దొంగ కొద్దిగా తేరుకొంటూ.

"ఉత్తప్పుడు కూడా నేను అరవను.... గర్జిస్తాను జాతి కుక్కను గదా. నా పేరు బొబ్బిలి.... నీకేం భయంలేదు కాపలా కుక్కలు పనస చెట్టుకింద పడుకుని నిద్దరోతున్నాయి. వాటికి తిండి దండగవే దొంగోడొచ్చినపుడు కూడా అరవలేదంటే అవేం కుక్కలో! నువ్వే చెప్పు. మా ఫకీరుకి బుద్ధిలేక వాటిని పెంచుతున్నాడు. నేనేగాని కాపలా కుక్కనై వుంటేనా ఎంత బాగా ఖాయిదా చేద్దునో చెప్పే చెప్పలేను. అంత జాగర్తగా వుందును. మనకి ఒకరు భోజనం పెట్టినపుడు మనం ఆ రుణాన్ని వుంచుకోవచ్చునా? నేనేగానీ కాపలా కుక్కనైతే నిన్నీపాటికి చీల్చి చెండాడీసేదాన్ని.వేటకుక్కనై పోయాను. అదీగాక నన్ను చూసి నీపాటి జడుసుకున్న ఉత్తముడ్ని నేనింతవరకూ చూడలేదు. నిన్ను చూస్తే నాకు ముచ్చటేస్తున్నాది. ఏం కావాలో కోరుకో." అన్నది బొబ్బిలి.

"నాకు డబ్బులు కావాలి. బంగారం, వెండి కావాలి.అవి ఎక్కడున్నాయో చెప్పు." అన్నాడు దొంగ.

బొబ్బిలి పకపకా నవ్వింది.

"నీకు బుద్ధిలేదోయి! మా ఫకీరు దగ్గిర వెండీ లేదూ. బంగారవూ లేదు, కుదేలయిపోయి వున్నాడు, ఔషధాలున్నాయి. కల్వాలు, పిట్టగోళ్ళు. ఈబెలూ వున్నాయి. లోగిలి ఇంత విశాలంగా వుందని బాగా డబ్బులున్నాయనుకున్నావు గావోసు. నువు పొరుగూరి దొంగవి అయివుండాలి. మా ఫకీరు దగ్గర ఏవీ లేదు, వున్నపిసరంతా ఆయన పడగ్గదిలో వుంటుంది. నువుగాని అక్కడికి వెళ్తే సఫా. తుపాకి బెట్టి కొట్టేస్తాడు. అదీగాక ఈబెహూరి అని డెంకాడరాజు ఒకడున్నాడు చుట్టం. అతనికి గానీ నీ అలికిడి తగిలిందా సఫా నీ పని. వెళ్ళిపో! ఇక్కడ నీకేం దొరకదు నీలగిరి చెట్టుంది చూశావా! ఈ వీధి కొసన.... అక్కడున్న పెసిరెంటుగారింటికి వెళ్ళు డబ్బూ దస్కమూ బాగా దొరుకుతాయి." అంది బొబ్బిలి.

"అంతేనంటావా? తిండొకటి తినలేదు. ఆకలిమీదున్నాను. పోనీ వంటింటిలో దూరి సద్దివన్నం ఏవైనా దొరికితే తినీసిపోతాను పేణాలు సాలొస్తన్నాయి." అన్నాడు దొంగ.

అప్పుడు చటుక్కున జ్ఞాపకం వొచ్చింది బొబ్బిలికి.

"సద్దన్నం ఏం కరమం. పోలుగు పిట్టల మాంసం కూర వుంది. బ్రహ్మాండంగా వుంటాది.అయితే నాకు పెద్దవాటా ఇస్తేనే నిన్ను ఒదుల్తాను లేదంటే అలాగ వెళ్ళి కావలా కుక్కల్ని నిద్దర లేపేస్తాను. వాటికి గానీ తెలివొచ్చిందంటే నిన్ను చూసి నానా గొడవా చేసేస్తాయి. అటుపైన నీ యిష్టం."

దొంగ నవ్వేడు.

"నీకు మాత్రం తిండి పెట్టడం దండక్కాదా? కుక్కపుట్టక పుట్టినందుకైనా విశ్వాసం చూపించక్కర్లేదా? దొంగోడితో వాటా అడగడం అన్యాయం కాదా? నీది మాత్తరం దొంగ బుద్ధిగాదా?" అన్నాడతను.

"ఛా.... దొంగబుద్ధి నీదీ- నాకేం కర్మ. నేను కావాలంటే దొంగతనంగా వెళ్ళి కూరంతా తినీలేనా? కానీ దొంగతనం మా వంశంలో లేదు. ఈ ఇంట్లో దేనిలోనైనా నాకు వాటా వుంది. నా వాటా మాంసం రేపు ఎలాగో నాకు బెట్టాలి. నాకిప్పుడు తినాలని వుంది కాబట్టి నా వాటా నాకు ఇచ్చీమంటున్నాను అదీగాక నా బొందిలో ప్రాణం వుండగా నా సొమ్మును దొంగలెత్తుకు పోలేరు. నా సొమ్ము నాకిచ్చేసి పొమ్మంటున్నాను గానీ దొంగతనం చేసి వాటా ఇమ్మండం లేదు" అని వాదించింది.

"సరేగానీ వంట గదిలోకి దూరడవెలాగ...." అన్నాడు దొంగ.

"నువ్వేమి దొంగవోయి...అది కూడా నేనే చెప్పాలంటే తప్పుగాదా? బలేటోడిలాగున్నావు నువ్వు.... సరే. నేనలాంటి నీచపు పనులు చెయ్యననుకోగానీ. పెద్దపుటక పుట్టిన దాన్ని గదా, అందుకన్న మాట. వంటగది తలుపు వెనక్కి ఓసారి లాగి మళ్ళీ ముందుకు తొయ్యి తెరుచుకుంటుంది. మా కాపలా కుక్కల దారి అన్నమాట అది. ఆకలేస్తే లోపలికి వెళ్ళి భోజనం చెయ్యొచ్చునన్నమాట. నేను అలాగ చెయ్యననుకో, గానీ నువ్వు వెళ్ళొచ్చు. నువ్వు దొంగవి కదా...." అన్నది బొబ్బిలి.

దొంగ ఆ విధంగానే చేసేసరికి తలుపు సుఖంగా తెరుచుకుంది.

దొంగ మొగం చింకి చాటంత అయింది, వంగి బొబ్బిలి నుదురు తట్టి,

"కుక్క వంటే నువ్వే కుక్కవి. జాతైన కుక్కవి.


## తాత్కాలికం

స్వర్గం వారసురాలు వసంతం!
దానికి ప్రేయసి గండుకోయిల!
కారు మబ్బులు కమ్మి,
వర్షపాతం, జలపాతాలు అయితే?
వెన్నెల్ని చంద్రుడు విరబూయిస్తుంటే
సాగర జలాలు సన్నజాజుల్లా
అగుపిస్తూంటే-
ఆ సుందర దృశ్యం-
దివ్యసుందర మనోహరం!
కాని, ఆ వర్షం కుంభవృష్టిగా మారి
భీకర, భీబత్సాన్ని సృష్టిస్తే
వసంతం వికసించి నవ్వగలదా?
గండుకోయిల మోహనరాగం
తీయగలదా?

—'శైలూ'

నీతీ జాతీ లేని ఊరకుక్కలుంటాయి. చూడు...ఎప్పుడు అసియ్యంగా అరుస్తుంటాయి. నేను ఎన్నో కుక్కల్ని చూసేను గానీ నీ పాటి ఘనమైన కుక్కని ఎన్నడూ చూడలేదనుకో" మా గానవైన బేపివి" అన్నాడతను.

"మా ఫకీర్ని తెలుపుకు వొచ్చిదా?" అని ఉత్సాహంగా



# జీవిత చదరంగం

పసి తనాన్ని పక్కమీద చింపిరి దుప్పటిలా
చెల్లా చెదురు చేస్తూ-
జీవితాన్ని- ఎగిరే గాలిపటం చేసుకుని
మునుముందుకు దూసుకు పోతుంటాం-
కానీ-
భవిష్యత్ అర్థం కాని భాష తెలీని మహాకావ్యం అని
చీకటి పొరల్లో చిక్కుకున్న సాలెగూడు అని
సముద్రం అలల్లా- నిలువునా నిరంతర సమస్యలని
తెలుసుకోకుండా-
జీవితాన్ని నీళ్ళు పోసి
ఆశల పందిరి క్రింద లేతగా పెంచుతాం!
బ్రతుకుషర్టుకు అమాయకత్వం మాపు వదులుతున్నా
స్వార్థం, భయం- పగ- దాగుల్తో
మరింత వికృతంగా తయారవుతుంది!
అయినా అహంభావం ఇస్త్రీపెట్టెక్రింద
వీటి అన్నిటినీ దాచుకుని
గుడ్ మోర్నింగు కొడుతూనే ఉంటాం.
జీవితం- ఎంత ఆరినా-
యింకా నీళ్ళు కారే దండెం మీద బట్ట
జీవితం ఎంత ఎదిగినా-
యింకా విజ్ఞానం చిగురించవలసిన చెట్టు

అందుకే-
జీవితాన్ని పోల్చడానికి ఉపమానం వెతక్క-
గడచిన జీవితంలో
సాధించిన దాని కోసం లాంతరుతో వెతక్క!
జీవితం చదరంగపు గళ్ళను
ఒక్కొక్కటి పూర్తిగా జీర్ణించుకుని
విజ్ఞానం మహా వృక్షాలతో
జీవితాన్ని ఉద్యానవనంగా చేసుకో!

—కొల్లూరి

అడిగింది బొబ్బిలి.

"కొంపదీసేసేవు. ఎందుకు?"

"నువ్విప్పుడు నాతో అన్న నాలుగు నిజాలూ మా ఫకీరుకు చెప్పు. నేనంటే ఆయనకీ మధ్య మోసపకయిపోయింది. ఒక దొంగ ముండాకొడుకున్న పాటి జ్ఞానం లేకపోయింది గదా మా ఫకీరుకి" అన్నది బొబ్బిలి.

"మాటలు జాగర్తగా రానీ బొబ్బిలీ. తన్నగల్ను" అన్నాడు దొంగ వంట గదిలోకి దూరుతూ.

"నువ్వు మరీ అతిచనువు తీసేసుకుంటున్నావు" హెచ్చరించింది బొబ్బిలి.

దొంగ గదిలో దూరి చీకటిలో పుణికిందాలాడటం మొదలు పెట్టాడు.

"చీకట్లో నీకు కనబడి చావదు గానీ అగ్గిపెట్టె కొట్టు." అంది బొబ్బిలి కూడా గదిలో దూరుతూ.

"నాకాడ అగ్గిపెట్టె లేదు.... ఎలాగ? నీ దగ్గరుందా?" అని అడిగాడు దొంగ.

"నీ పాటి చచ్చువెధవని నేనెప్పుడూ చూడలేదోయి.... దొంగతనానికి వొచ్చినపుడు బాట్రీలైటు తెచ్చుకోవాలని కూడా తెలీని వెధవకి దొంగతనంఏమిటోయి.... అపర్ధిష్టగాని." అన్నది బొబ్బిలి.

దొంగ మాటాడ లేదు.

"నీ కుడిచేతి పక్కగూట్లో తడిమితే గదుల పెట్టె దొరుకుతుంది.మూత తీస్తే అగ్గి పెట్టె వుంటాది. చూసి ఆ మూల వందుగు పెట్టెలో మాంసం కూరా అన్నం వుంటాయి తియ్యి. అల్లా మూల పళ్ళేలు వుంటాయి నా వాటా కూడా అన్నం సుబ్బరంగా కలిపి నాకు తగలేసి మిక్కావల్సింది నువ్వు తిను. ముందే చెపుతున్నాను తినేసింతరవాత మళ్ళీ ప్లేట్లు సుబ్బరంగా కడిగేయాలి." అన్నది బొబ్బిలి

దొంగ అగ్గిపుల్ల వెలిగించాడు.

## 5

ఈటె సూరి వేట తమకంలో వున్నాడు. పెళ్ళరుగుమీద కూచుని రాళ్ళసందు పుట్టలోంచి బైటకొచ్చిన ప్రతి చీమనీ ఎలా వచ్చిందాన్ని అలాగే చంపేస్తున్నాడు.

రొప్పడిలోగాని, పొంపిరిలోగాని, మాటలోగాని, తుపాకితోగాని, ఈటెతోగాని ఇంత భారీ ఎత్తున జీవాలు అతని చేతికి చిక్కలేదు. మహా ఉత్సాహంగా వుందతనికి.

లేచిన వేళా విశేషమోయి.... ట్రిగ్గరు నొక్కుతున్నట్టు చూపుడు వేలు మడవటమేమి. ఆయొక్క క్రూర కీటకం చటుక్కున చావటమేమి—అని అతను సంబరపడుతుండగా

"ఏమోయి సూరి బావా! నీకుగాని నిద్రలో నడిచే అలవాటేమైనా ఉన్నదా" అని అడిగాడు ఫకీర్రాజు.

వేట చాలించి చూపుడువేలు మిర్జీకి తుడుచుకున్నాడు ఈటె సూరి

"మా లోగిల్లో అందరూ నాకా అలవాటు వుందనే చెబుతారోయ్ ...ఒక సారి ఈటె తీసుకొని రోడ్డు మీదకి వెళ్ళిపోయేనట....ఒకసారి...."అని పకపక నవ్వేడు ఈటె సూరి.

పెళ్ళి అరుగు పక్కన కూచుని నిద్ర పోతున్న బొబ్బిలికి మెలకువ వచ్చేసింది. చిరాకుగా కనుబొమలు మడచి ఈటె సూరికేసి చూసింది.

అతనింకా పకపకా నవ్వుతూనే వున్నాడు.

నోరు ముయ్యవోయి.... పగటిపూట కుక్కలు పడుకుంటాయి....అన్నీ తెలిపీకూడదన్న జ్ఞానంకూడా లేదోయి....ఏం మనిషివోయి- అనుకుంది బొబ్బిలి.

"....ఒకసారి చెప్పకుంటే సిగ్గోయి....ఒకసారి అర్ధరాత్రి లేచి వంట గదిలోకెళ్ళిపోయి రాత్రి మిగిలిన పులావు తినేసానట....నాకు వొంటిమీద తెలివేలేదు...." అన్నాడు ఈచెసూరి

హద్దదీ....రాత్రి పొలుగుకూర దొబ్బితిసేసింది నువ్వేనన్నమాట....అనుమానించేను కానీ ఇంత ఖచ్చితంగా ఊహించలేదు....అపర్దిష్ట....రాజలోకం యావత్తు నవ్వుతుందోయి ఈ భోగట్టా చెవిని పడితే....ఈచె సూరి— అనేపేరు దొంగసూరి కింద మారిపోతుందోయి....సిగ్గు సిగ్గు—అనుకున్నాడు గాని ఫకీర్రాజు బైటకి ఏమీ అనలేదు.

చుట్టం ఇంట్లో వున్నపుడు కందా ఇంటికి కూడా తాళం వెయ్యటం మన ధర్మం....ఎపుడైతే రాచ కుటుంబాలు ధర్మం తప్పి నడుస్తాయో అపుడు ఇటువంటి నష్టాలు ప్రాప్తించడం మామూలు.... దోషం మనదిగాని నిద్రలో దొంగతిండి తినీ వాడిదికాదు. అనికూడా ఫకీర్రాజు సర్ది చెప్పుకున్నాడు.

"నిద్రలో నడిచే పసక్త ఎందుకు తెచ్చినట్టో.... పూరికే అడిగేను....పెద్దకారణం ఏమీలేదు...."

"సరే....బావా....రెండ్రోజులైపోయింది వచ్చి మధ్యాహ్నం ఫలారంపుచ్చుకొని బస్సెక్కేస్తాను...."అన్నాడు సూరి.

"నేను ఊకొట్టే వరకు ఊరు దాటితే నన్ను చంపుకు తిన్నట్టేనోయి.... ముందేచెపుతున్నాను...."అన్నాడు ఫకీర్రాజు

"చంపేసేవు....చాలా కాలమైందిగదా బావని ఓసారొచ్చి పలకరించి పోదామని వొచ్చాను....నాకుసంతుష్టి. నీకు సంతోషం....మరి వెళ్ళి పోవాల్సిందే....పీక పోయినాసరే నాబుద్ధికి తోచినది జరిగిపోవలిసిందే...."అన్నాడు ఈచెసూరి.

"నీ బుద్ధి సంగతి నువ్వు చెప్పేవు....నా బుద్ధి సంగతి నేను చెప్పుతాను....నా ఆచారంగాని. ఈలోగటి సందర్భంగానీ ఒకటే. నన్ను సంతోషపెట్టి, నాముచ్చటతీర్చి మర్యాదగా బైటకి వెళ్ళేవాడు బంధువు. లేదా నా మనసు కష్టపెట్టి కాదు కూడదని బైటకి వెళ్ళాలని చూసేవాడు మాత్రం పీనుగై బైటకి వెళ్ళవలసిందే...." అన్నాడు ఫకీర్రాజు మీసంమీద చెయ్యి వేస్తూ

ఈచెసూరి కూడా పౌరుషానికి తక్కువ వాడుగాదు "బావా. మా యావదాస్తీ. సమస్త సంపదా. మా జవహరీగానీ, మొఖాసాగాని పంతాలకీ. పట్టింపులకీ హరించుకు పోయింది. మా పెంకితనాలు జగమెరిగిన సత్యం....పీకపోయినా ఖాతరీ చెయ్యనుగానీ. అనుకున్నది మాత్రం అనుకున్నట్టు జరగవలసిందే. ముందే చెప్పాను మధ్యాహ్నం ఫలారంజేసి. భీమాళి రాజుగారి బస్సెక్కి డెంకాడ వెళ్ళిపోవాల్సిందే...." అన్నాడు ఈచెసూరి

ఫకీర్రాజు మీసాలు విదిల్చేడు తలకోపంగా ఊటించేడు.

"డెంకాడకీ, అలమండకీ ఎంత వ్యత్యాసం వుందో. నీకివాళ బోధపడతాది. నా మాట జవదాటి బతికినవాడు ఈ సృష్టిలో లేడు"—అనుకొని—

"బావా....నా మాట కాదన్నవాడు నా శత్రువు కింద లెక్క. కాదని దేవిడి దాటేవో గుండెల్లో కొట్టేస్తాను. నేను జైలుకైనా వెళ్తానుగాని నా ఇంటికి వచ్చిన చుట్టాన్ని నాముచ్చట తీరక ముందు మాత్రం వదల్ను...."




ఈచె సూరి లేచి నిల్చున్నాడు. అతనప్పటికే మండి పోతున్నాడు. కళ్ళు ఎర్రబడి పోయాయి

నా దారికి అడ్డంవస్తే నెత్తురు కళ్ళ జూస్తాను బావా.... కమానుమీద వొచ్చినపుడు ఈచె తీసుకురానుగానీ బొడ్లో బాకుంటాది. ఖబడ్దార్...." అన్నాడతను.

'సరే చూద్దాం' అన్నాడు ఫకీర్రాజు, తల ఊటిస్తూ ఈచె సూరి ఏమీ అనలేదు. బొడ్లోని చాకు తీసి జారు సరిగ్గా వుందో లేదో చూశాడు. తరువాత దాన్ని ఫకీర్రాజుకు చూపిస్తూ—

"సర్ విజయాగారు మా బావాజీకి బహూకరించారు.




దీంతో మా బావాజీ రెండు ఖూనీలుజేసి. పులిచింతల దగ్గర ఆకు చిట్టడిని చంపేసు...." అన్నాడు.

ఫకీర్రాజు ఆ చాకు జారు పరిశీలించి దంతపు పిడి పట్టుకొనిచూసి 'బేషైన కైజారు....' అన్నాడు దాన్ని సూరిబాబుకి ఇచ్చి లేచి తన గదిలోకివెళ్ళి తుపాకీతో తిరిగివచ్చాడు.

"విన్‌చెస్టర్ రైఫిల్.... ఎకరా భూమి తనఖా పెట్టి కొన్నాను. ఇదెలాగ పేల్తుందో. దెబ్బ ఎలాగ తగుల్తాదో మధ్యాహ్నం నీకే తెలుస్తాది...." అని రైఫిల్ విరిచి బ్యారల్ శుభ్రంగా వుందోలేదో చూశాడు.

ఎప్పటికప్పుడు శుభ్రం చేసినందువల్ల అది మెరిసిపోతుంది.

'తూటాలున్నాయా?'

"ఒక గోరకమైన ఇంగ్లీషు తూటాలున్నాయి....నీకేం అనుమానం అక్కర్లేదు. చూపించేదా?"

"ఒద్దులే...." అన్నాడు ఈశె సూరి.

వాళ్ళిద్దరి వరసా చూసి బొబ్బిలికి ఒళ్ళు మండి పోయింది. కొరకొరా చూసి తోక గచ్చు మీద చిరాకుగా కొట్టింది.

మూర్ఖపు గాడిద కొడుకులోయి ఇద్దరికిద్దరూ. ఒక్కలాంటి జట్టు. పెళ్ళరుగు మీద కూకోని—జులాయి జట్టీలు పెట్టుకోకుండా అలాగ చక్కా ఏ కొండ వారకో పెదచెరువుకో వెళ్ళి ఏ బాతునో, కొంగనో వేట జేసి తేకూడదా? శుభ్రంగా తినొచ్చుకద. ఎందుకొచ్చిన పంతాలూ పట్టింపులూ. మీ ఇద్దరికంటే గొప్ప పుటక పుట్టిన దాన్ని. నాకేపంతాలకు పోయే రోజులు గాదు. మీరెంత? నెగిసి పెదసెరువు కెళ్ళి బెగ్గారిని కొట్టి పట్టుకు రండి. మజ్జిగేపి వులుసు చేయించుకోని తిందాం. నేదా రండి నాతోటి. అలాగ మన్నెపు కొండలకెళ్లి వేటజేద్దాం. నేపట్టిన జంతువుని మోసుకొని వొద్దుకురావడానికి మీ యిద్దరికీ సత్తు వుందా? ఖబర్దార్..........అనుకొంది బొబ్బిలి.

"రాకరాక వొచ్చేవు.... ఓ వారం రోజులుండి, మాతో సరదాగా సేరీ వేటకొచ్చి. ఈశె సూరి పేరు సార్థకమయేలాగ వేట.జేసి వెళ్ళవోయి బావా. బతిమాలుకొంటానూ" అన్నాడు ఫకీర్రాజూ.

"లేదు బావా. నువు లక్షజెప్పు. నేను వెళ్ళాల్సిందే. అసలు నేనొక నిర్ణయం తీసేసుకొన్నాక అదిమారదు. ఈ పంతం మావంశం అందరికీ వుంది. మా వంశం అంతరించిపోయేవరకు ఇదిపోదు. మరోలాగ ఏమీ అనుకోకు."

"నామాటే నామర్యాద. దక్కించుదూ."

"మరోలాగ అనుకోవద్దు ఫకీరు బావా"

"సరే. నాఇష్టం లేకుండా నా గడప దాటి నీవు ప్రాణాలతో బైటకి ఎలాగెల్తావో నేను చూస్తాను" అన్నాడు ఫకీర్రాజు కోపంగా.

"అవసరమైతే నీ ప్రాణాలు తీసైనా నేను మధ్యాహ్నం ఫలారం అయిపోయిన తరువాత వెళ్ళి పోతాను." మొండిగా అన్నాడు ఈశె సూరి.

తల కోపంగా తాటించేడు ఫకీర్రాజు మీసాలు సవరిస్తూ.

ధిక్కార సూచికంగా తల ఎగరేశాడు ఈశె సూరి.

మధ్యాహ్న భోజనాల దగ్గర ఫకీర్రాజు కొసరి కొసరి వడ్డింపించి ఈశె సూరికి మర్యాద చేశాడు.

భోయినాలయిన తర్వాత పాందాన్‌లోని తమలపాకులకి స్వయంగా ఈనెలు తీసి సున్నం రాసి, ఉప్పు చెక్కముక్కలు చేసి తాంబూలం చుట్టి ఇచ్చేడు.

"కాసేపు నడుం వాల్చకూడదూ." అని అడిగాడాతర్వాత.

"అబ్బే. నేను అనుకొన్న పని జరిగే వరకు రెప్ప వాల్చను. చెడ్డ పట్టుదల నాకు. కాసేపు అలాగ పడక్కుర్చీలో కూర్చుంటాను." అన్నాడు ఈశె సూరి.

ఫకీర్రాజు ఏమీ అన లేదు. తాంబూలం కసాబిసా నముల్తూ ఆలోచిస్తున్నాడు.

పెరటి లోకి వెళ్ళి నౌకరు అరస ఎల్లిని పిల్చి ఏదో చెప్పి వచ్చాడు. తరువాత తన గదిలోకి వెళ్ళి కంపెనీ తోటాలు తీసుకొచ్చి పెళ్ళి అరుగు మీద ఎండలో బెట్టాడు.

"ఇంత వరకు నేను మనిషి మీద తుపాకీ ఎత్తలేదోయి బావా. కనీసం ఒక్క ఖూనీ అయినా చెయ్యలేదు." అన్నాడు ఫకీర్రాజు మడత కుర్చీలో కూర్చున్న ఈశె సూరి వంక చూస్తూ.

ఫకీర్రాజూ అభిప్రాయం అర్థంఅయింది ఈశె సూరికి.



"ఖూనీ చెయ్యడం పెద్ద బ్రహ్మ విద్యగాదోయి ఫకీరు బావా. మధ్యాహ్నం ఫలారం పుచ్చుకొన్నాక నేను ఒకటి చేసి చూపిస్తాను. ఇంతకుముందు నాలుగు ఖూనీలు చేసిన వాణ్ని గదా. అయిదో ఖూనీ పెద్ద లెక్కల్లో పనిగాదు." అన్నాడు.

"బాకుతో నువు రెండడుగులు వేసే లోపల నా రైఫిల్‌తో ఫర్లాంగు దూరం నుంచి నుదుటీ మీద బొట్టు బెట్టీ గల్ను." అన్నాడు ఫకీర్రాజు.

"నువు కూర్చోవోయి బావా. ఆకుర్చీ లాక్కొని కూర్చో. రైఫిలంటావా? రైఫిలా, బాకా అనేది గాదు సమస్య. దిల్ వుండాలి బావా? గుండికాయుండాలి ఎందుకూ మరో రెండు గంటల్లో ఫలారం పుచ్చుకొన్నాక తెలిపోతాది గదా."

ఫకీర్రాజు కూర్చుని తల సాలోచనగా ఆడించాడు.

నేను చూస్తుండగా ఒక్క ఖూనీ గూడ జరగలేదు. మధ్యాహ్నం జరుగుతాది గదా. చూదొచ్చు ఎలాగుంటాదో- అనుకుంది బొబ్బిలి.



## 6

ఒక ప్లేటుతో బూడిద గుమ్మడికాయ మురబ్బా, మరో ప్లేటుతో చేగోడీలూ తీసుకువచ్చి ఈటెసూరి ముందు పెట్టాడు కొండ్రాజు.

"బావకో.... అని అడిగాడు ఈటె సూరి మురబ్బా ప్లేటు అందుకొంటూ.

"నేను మధ్యాహ్నం పూట ఫలారం చెయ్యనోయి బావా మజ్జిగ పుచ్చుకొని ఊరుకుంటాను." అన్నాడు రైఫిల్‌లో తూటా దట్టిస్తున్న ఫకీర్రాజు.

అది చూసి ఈటె సూరి మందహాసం చేశాడు. పట్టు దల కోసం ధరణిలో ఇంతకు ముందు ఎందరు ప్రాణ త్యాగం చెయ్యలేదు.... పాపం ఫకీరు బావ కూడా ఆ ధీరులతో కలవబోతున్నాడు—అనుకొని సూరి మురబ్బానోటబెట్టాడు.

"మురబ్బా మజాగావుందోయి బావా. మధురంగా వుంది. ........వీలైతే నాకో జాడీతో ఇద్దూ. ఇంటికి తీసుకు వెళ్తాను."

"నువు వెళ్ళేటప్పుడు అంపిస్తాను." అన్నాడుఫకీర్రాజు రైఫిల్ 'సేఫ్'లో పెడుతూ.

మురబ్బా పూర్తి చేసి, చేగోడీలు నవిలేశాడు ఈటెసూరి.

బొబ్బిలి స్తంభం చాటున నిల్చుని ఆసక్తిగాచూస్తోంది. ఫలారాలు అయిపోయాయి. ఇంక ఖూనీ జరగడమే తరవాయి. అనుకుంటోందది.

కొండరాజు మంచితీర్థం చెంబుతో, గళాసులో తీసుకు వచ్చాడు

చేయి కడుక్కోడానికి లేచాడు ఈటెసూరి. అరసవిల్లి పరిగెత్తుకుంటూ వచ్చి చెంబుతో నీళ్ళు అందుకుని నాలుగిళ్ళ వాకిటిలో ఓ మూలనున్న కాలువ దగ్గర ఒద్దిగా నిల్చున్నాడు.

ఫకీర్రాజు తుపాకీ అందుకుని భుజాన వేశాడు.

"ఫలారం అయిందోయ్ బావా. చెయ్యి కడుక్కుని మంచితీర్థం పుచ్చుకుని బయల్దేరుతాను. మళ్ళా ఓ నెల తర్వాత వచ్చి సరదాగా ఓ పక్షం రోజులు నీతో కాలక్షేపం చేస్తాను" అన్నాడు ఈటెసూరి చెయ్యి కడుక్కోవడానికి కదుల్తూ.

అరసవిల్లి నీళ్ళు పోస్తే ఈటెసూరి చెయ్యి కడుక్కుని వెనక్కి తిరిగాడు.

"ఆ!" అన్నాడు ఫకీర్రాజు.

అరసవిల్లి అమాంతం వెనకనించి ఈటెసూరిని వాటేసుకున్నాడు.

అక్కడే తారట్లాడుతున్న కొండ్రాజు మెరుపులాగ కదిలి ఈటెసూరి కాళ్ళు రెండు పట్టుకుని లేపేశాడు. ఫకీర్రాజు తుపాకీ పట్టుకునే పరిగెత్తి నాలుగిళ్ళ వాకిట్లో ఉత్తర దిక్కు వున్న గదిలో తలుపు గభాలున తీసాడు.

"కిందని ఎత్తి కండర్రా" అని అరిచేడు ఈటెసూరి.

కొండ్రాజూ, అరసవిల్లి ఈటెసూరిని తోడు బెట్టుకు వెళ్ళి ఆ గదిలో చొరబడ్డారు.

గింజుకొంటున్న ఈటెసూరి దగ్గిర నుంచి ఫకీర్రాజు బాకు లాక్కున్నాడు.

"నేను ఒక తలుపు మూసి ఇక్కడ నిలబెడతాను. కొండ్రాజూ నువ్వు కాళ్ళు వదిలేసి గభాలున వచ్చి. ఒరే

# సంధ్యాభీభత్సం

కాలంలో దినదిన ఆక్రమణకి సంకేతంగా
ప్రతీ సాయంత్రం పడమటినించి
అరుణశతఘ్ని ఆకాశంపైకి నెత్తుటినెగళ్ళని పేలుస్తుంది!
కిరణకేతనాలు నరికిన చేతులై నాలుగుదిశలా నర్తిస్తాయి!
మేఘాలు పేగుల కుప్పలై, పెరికార్డియంపొరలై
కాళ్ళై, కాలేయాలై వేళ్ళాడుతాయి!
కొండలు ఉబికి వచ్చిన గుండెలై ఉద్రేకపడతాయి!
పారిపోతున్న కన్రెప్పల వరసలై పక్షుల బారు
జారుకుంటుంది!
భయంగా కొమ్మలవెనక దాక్కున్న కనుగుడ్డయి
చంద్రుడు!
ఊడబెరికి పారేసిన వూపిరితిత్తులై వూగుతాయి చెట్లు!
నిలువనీడ లేక నింగినంతా నిండుకున్న
ఉచ్ఛ్వాస నిశ్వాసాల విలయ వర్తనమై విలవిల్లాడు
తుంది గాలి!
కనుగుడ్డు నుండి వెన్నెల కరిగిపోయిన మెదడై
కారుత్తుంది!
ఎముకల్లేని శరీరమై ఏహ్యంగా కదుల్తుంది సముద్రం!
ప్రాణమున్న నరాలై పాములు చెవుల పుట్టల్లోకి
దూరుతాయి!
ఎముకలు ఆవిరై, మంచై ముంచుకొస్తాయి!
తలల్ని వదిలేసి తరలిపోయిన జుట్టు
నల్లని కీకారణ్యాలై తల్లడిల్లుతుంది!
నిర్ధూమధామం తర్వాత నిశ్శబ్దంలో మోగిన రుద్రవీణకి
జలదరించిన నక్షత్రాలు
"నేటి" శవం మీద కప్పడానికి
చీకటి దుప్పటిని చీమల్లా మోసుకొస్తాయి!

—సౌభాగ్య

అరసవిల్లి! నువ్వు బావని దెబ్బ తగలకుండా నేలకేసి కొట్టేసి అతగాడు లేచే లోపల పరిగెత్తుకొచ్చి. తలుపేసేద్దాం. పెరటి తలుపు బయటకి గెడ వేసేసుందా లేదా?" అన్నాడు ఫకీర్రాజు కూడావుటిగా.

"చిత్తం బాబయ్యా. పెరటి తలుపు యేసీసుంది. కాని రాజుని కట్టేసి మూలకి తోసేస్తే మంచిదండి. నేకపోతే ఎనక నించి పట్టుకొని నా మెడజీవాలు కొరికేస్తాదేటోనండి...."

"ఛ.... అదేం మాటోయి. బావని కట్టేస్తే నగుబాటు. పాపం బావ ఏటనుకుంటాడు? తప్పుడు పన్లు చెయ్యొద్దు. తప్పు కదా? గట్టిగా పట్టుకుని గిరగిరా తిప్పి ల మూలకి విసిరీ, బావలేచి నిల్చునేలోపల నువ్వు బయటకి వచ్చీవచ్చు"

"అంత పనిచేయకరోయ్ అరసవిల్లి. నడుం జారి పోతాది.... ఒదిలినన్ను. నిన్ను కరవన్లే అన్నాడు ఈటె సూరి కంగారుగా.

'నీకేం భయ్యంలేదు బావా. ఒరే అరసవిల్లీ! నడుం విరిగి పోకుండా జాగ్రత్తగా కాలో చెయ్యో విరిగిపోయేలాగా మాత్రం విసురు. జాగ్రత్త మళ్ళీ మా బావకి కోపం వస్తుంది. నడుం మాత్రం జాగ్రత్త....అ.... ..." అన్నాడు ఫకీర్రాజు కంగారుగా.

అతని కాళ్ళ మధ్యనుంచి గదిలోకి తొంగిచూసింది బొబ్బిలి.

ఖూనీ జరిగిపోతుందని దానికి అనిపిస్తోంది. అరసవిల్లి రెండుడగులు గుమ్మంకేసి వేసి చటుక్కున ఈటె సూరిని తోసేసి గభాలున బైటకొచ్చేశాడు.

రెప్పపాటు కాలంలో ఫకీర్రాజు తలుపుబైట గొళ్ళెం పెట్టి మీసాలు దువ్వేడు.

'సూరి బావా. దెబ్బలేం తగల్లేదుగా....' అని ఆందోళనగా అడిగాడు.

'తలుపు తీస్తావాలేదా? ఫకిరు బావ అబోరు దక్కదు సుమీ....నా బస్సు తప్పిపోతాది.'

"అది వుత్తిమాట బావా... తలుపు వారంరోజుల వరకు తీసే సమస్య లేదు. ఈ సాయంత్రం గిన్నికోడి పులావు. రాత్రి గెకిసేరి వేటగాళ్ళు పందినిగాని తెస్తే రేపు ఉదయం ఓర్ల పులుసు, మాంసంకూర, రేపు సాయంత్రం కోడి మాంసం పులావు. మురబ్బా అడిగావుగదా. ఇవాళే పెట్టిస్తాను. తయారయ్యే సరికి నాలుగు రోజులు పడుతుంది. పెట్టిన కూర పెట్టకుండా నీకు వారం రోజులు చక్కగా భోజనంపెట్టి, సకల మర్యాదలు చేసి, శెహబాషోయి రాజంటే ఫకీర్రాజే రాజు అనిపించుకోవాలి. అప్పుడు తలుపు తీయ్యాలి...." అన్నాడు ఫకీర్రాజు బైట నుంచి.

'కోనీ అంటే ఇదేనేటండి ఫకీరుబాబూ...." అనడిగింది బొబ్బిలి.

## 7

ఈటె సూరి గదంతా కలియజూశాడు.

ఆగదిలో గచ్చు తప్ప ఇంకేంలేదు. పెరటి పేపున్న కిటికీ తెరచివుంది. నాలుగిళ్ళ వాకిలివైపున్న కిటికీ రెక్కలు మూసి వున్నాయి. ఈటె సూరి ఆ రెక్కలు తెరిచాడు. అవతలి పక్కకు వచ్చి నిల్చున్నాడు ఫకీర్రాజు.

'బావా, దెబ్బలేం తగల్లేదుగదా?' అని ఆత్రంగా అడిగాడు. 'దెబ్బేగాని తగిలింటే ఈ పాటికి నీ భవిషం తీసేసి వుండనా ఫకీరుబావా....మీ నౌకరు తొత్తుకొడుకుని మాత్రం మామూలుగా వదిలి పెట్టనని నామాటగా నువ్వు అడికిచెప్పు. నావొంటి మీద చెయ్యి వేసిన నరమానవుడెవడూ ఇంతవరకు బతికి బట్ట కట్టలేదు...." అన్నాడు ఈటె సూరి కోపంగా.

# మహాకవుల స్ఫూర్తి

స్మరణించిన మహాకవులు
నా స్మృతి పథంలో
మెదుల్తారు అప్పుడప్పుడూ!
కాని, వారి అక్షర లక్షలు
నా ఆపాద మస్తకం
రక్తంలో కలిసి,
ఒక్కో బిందువు నాకు స్ఫూర్తిగా,
నా కలం నించి
పుట్టుకొస్తున్నాయి నిరంతరం!
ఎందుకో తెలుసా?

రేపటి చరిత్ర గతిని, స్థితిని
కొత్తాక్ష రాల్తో, రక్తాక్షరాల్ని
ఈ సమాజానికి
గుణపాఠంగా నేర్పమని!
రగిలేమంటల్ని ఆర్పమని!!

—'వెన్నెల'

"బావా, కుర్చీగాని, మంచంగానీ లేనట్టుంది. ఎన్ని రోజులని నీవు నిల్చుంటావు. మడత కుర్చీ అంపించేవా?...." అని అడిగాడు ఫకీర్రాజు.

ఈరెసూరి ఏమీ అనలేదు.

"నా ఇంటికి చుట్టాలొస్తే నాకు ఎంత సంబరమో నీకు తెలేదు బావా.... మహాసాపైన కుక్క వచ్చినా అంత సంతోష పడననుకో. నా బంధుగులు నాముచ్చట తీరకముందే వెళ్ళిపోతారంటే నేను భరించలేను, బావా భరించలేను. ఫకీర్రాజుకి బంధువులంటే ఎంత ప్రేమో, ఎంత ప్రాణమో లోకానికి తెలియాలి. బంధు మర్యాదలూ, బంధుప్రీతి ఎంత ఘనంగా వుంటాయో, యావత్ ప్రపంచమంతా నా దగ్గిర్నించి నేర్చుకోవాలి. నీకు ఏ లోటూ రానివ్వను చెప్పు.నీకు ఏ మర్యాదలు కావాలి. ఏయే పదార్థాలు భోజనంలోకిగావాలి కోళ్ళకీ కుక్కలకీ లోటుచెయ్యని నేను నీ వంటి ఆత్మబంధువుకి లోటు జేస్తానా బావా.చెప్పుబావా....నీకు ఏంకావాలి ఏముచ్చటైనా తీరుస్తాను." అన్నాడు ఫకీర్రాజు.

"నీ మొహం.... ఫలారం బెట్టిన తర్వాత పాలో, మజ్జిగో ఇవ్వాలని తెలియని మనిషికి బంధు మర్యాదలేం తెలుస్తాయి...." అనేశాడు ఈరెసూరి.

ప్రాణం చివుక్కుమంది ఫకీర్రాజుకి కళ్ళనీళ్ళు పెట్టుకున్నాడు.

'నన్ను మన్నించుబావా! నన్ను మన్నించు. నువ్వు వెళ్ళిపోతున్నావనే ఆందోళన వల్ల ఆ లోపం జరిగిపోయింది. ఫకీరు బుద్ధితక్కువ మనిషి అని యావత్ రాజలోకం అవహేళన చేసినా చలించను.గానీ ఫకీరుకి మర్యాద తక్కువ అని ఒక్కమనిషి ఆక్షేపించినా తట్టుకోలేను బావా."

"సరేలెద్దూ. నన్నీ గదిలో పడేసి మర్యాద చేసినా నాకు సంతోషం కలగదు గదా బావా? నన్ను దెంకాద పంపించేస్తే అదేపది వేలు. నాకక్కడ జరుగురు పని వుంది బావా. కోడి కత్తులకి సానపట్టించ వలసిన కార్యం ఒకటి వుండిపోయింది. ఆపని రేపు ఉదయానికి పూర్తికాకపోతే మరో వారం వరకూ పూర్తికాదు. నాప్రాణాలు పోతాయి బావా." అన్నాడు ఈరెసూరి.

"మావూర్లో సుందరాచారని మహా పనిమంతుడున్నాడు. వాకటోరకమైన కత్తుల్ని తయారుజేయించి, నీకు బహూకరించి నీకు నామనస్సుకు నచ్చిన మర్యాదలన్నీ జేసి, నా సవారీ బండి మీద దెంకాద అంపించే బాధ్యత నాది. సరేనా." అన్నాడు ఫకీర్రాజు.

"బావా. నీకు పుణ్యం వుంటుంది బావా. నన్ను వదిలి పెట్టీ.... అదే పదవేలు...."

"బాకు పెట్టి పొడిచేస్తానని పెద్ద కబుర్లు చెప్పేవు."

"బాకు లాక్కున్నావు గదా. లేకపోతే నాపౌరుషం ఏపాటిదో గ్రహిద్దువు."

ఫకీర్రాజుకి కోపం వచ్చింది.

లాల్చీ జేబులోంచి బాకుతీసి కిటికీ లోనుంచి ఈరెసూరికి అందించాడు. ఈరెసూరి అది తీసుకొని ఒరలోంచి బాకు పైకి లాగి పరిశీలిస్తూండగనే ఫకీర్రాజు ఆగదితలుపులు బార్లా తీశాడు.

"బావా! తలుపులు తీసేను. దమ్ముంటే బైటకొచ్చి నాదేవిడీ దాటి బైటకెళ్ళు. ఖబడ్దార్.... గుండేసి కొట్టేకపోతే నేను ఫకీర్రాజునే గాను." అన్నాడు పట్టుదలగా. అని రైఫిల్ చేతుల్లోకి తీసుకొని సేఫ్ లోనుంచి తప్పించాడు. ట్రిగ్గర్ నొక్కితే ఇప్పుడా రైఫిల్ పేలిపోతోంది.

ఈరెసూరి గుమ్మం వరకూ వచ్చి ఫకీర్రాజు మొహంలోని కోపం, పట్టుదల చూసి జంకిపోయేడు. గుటకలుమింగేడు.

"ఇదేం మర్యాదోయి! బావా. ఇటువంటి బంధుప్రీతి





యెక్కడ కూడా వినలేదు, కనలేదు....అవతల నాపీకల మీదకి వచ్చిన పని వుందని చెప్పినా వినిపించుకోవుగదా. నీ ఇంటికి చుట్టరికానికి రావడమే అపరాధమై పోయినట్టుందోయ్." అన్నాడతను.

"రావడం కాదు. వొచ్చి తిరిగివెళ్ళిపోవడమే దారుణమైన అపరాధం. ఫకీర్రాజంటే మజాకాలుగా వున్నదా. ప్రతి గాడిద కొడుకూ చుట్టపు చూపని రావడం. మర్నాడే వెళ్ళిపోతాననడం ఇంక అలా ఎంత మాత్రం జరగదు.

"నువు నా ఇంటికి చుట్టరికానికి వస్తే నేనీలాగ అల్లరి పెడతాననుకున్నావా బావా?"

"అది జరగని పని. నేను ఒకడి ఇంటికి వెళ్ళడం అనేటటువంటిది జరగనిపని. ఎవడైనా నా ఇంటికి రావాల్సిందే గాని, ఒకడి ఇంటికెళ్ళి చుట్టంలాగ పడి వుండే ఖర్మ ఈ ఫకీర్రాజుకి ఈ జన్మకి లేదు. ఎదటి జన్మ సంగతి మనకి తెలీదు."

ఈశె సూరికి నవ్వాలో, ఏడవాలో తెలీలేదు.

ఇంత మూర్ఖపు గాడిదకొడుకుని నేనీ సృష్టిలో యెక్కడా కూడా చూడలేదుగదా....జరుగురు పని వుందంటే తలకెక్కించుకోడే. అక్కడ డెంకాడలో నేనులేకుండా పేకాటగానీ మొదలు పెట్టేశారో ఏమిటో. యేవిటిసాధనం—అని గింజుకుపోయి.

"బావా....నీ మనసు నాకుతెలీందికాదుకదా.నిన్ను కష్టబెట్టి బాపుకునేదేవీ లేదని నాకు తెలుసును. కానీ నాకు నీతో చెప్ప రాని ముఖ్యమైన పనివుంది. రెండ్రోజులు వుండి మళ్ళీ వెంటనే వొచ్చేస్తాను. ఛీ పోరా సూరిబావా అని నువ్వు పొమ్మని చెప్పే వరకు ఇక్కడే వుంటాను. బాబ్బాబు ..." అనేశాడు సూరి.

'నా మాటకి మాట ఎదురు చెప్పకపోతే నా పాటి మంచి మనిషి ఈ అలమండ మొత్తంమీద వుండడు....సరే. కానీ ఒక షరతు. నువు బస్సెక్కడానికి వీల్లేదు. నా సవారి బండీమీద వెళ్ళాలి. పెదచెరువుకింద ఒక ఎకరా అమ్మి మైసూరెద్దులుకొని, ఈ బండి చేయించాను. దానిమీద నువ్వెళ్ళి.... డెంకాడరాజు లందరికీ నా సవారీబండి చూపించి. శాభాష్ అనిపించుకోవాలని నా ముచ్చట...."

"అంతకంటే ఆనందమైన పని మరివకటిలేదు, బావా" అన్నాడు ఈశె సూరి గదిలోంచి ధైర్యంగా బైటకి వస్తూ.

"మరోషరతు." అన్నాడు ఫకీర్రాజు కాసేపు ఆలోచించి.

"చెప్పు బావా. నాదగ్గర నీకు మొహమాటం ఎందుకు?"

"నా దగ్గిర బొబ్బిలి అని మా ఘనమైన కుక్క వుంది గదా. దాన్ని నువు తీసేసుకోవాలి...."

"అది పనికిమాలిన కుక్క అని నువ్వేగదా విన్న చెప్పేవు...."

'అది పనికిమాలినది ఎందుకైంది.... మహాగట్టికుక్క. అది నీదగ్గిర వుంటే నీకుపేరు. నీ తాత తండ్రులకు ప్రతిష్ఠ. మీ లోగిలికి కళ. కొంచెం భోజన సదుపాయం జాగ్రత్తగా చూసుకోవాలి. వేటకి మాత్రం పనికిరాదు. ముందే చెప్పేస్తున్నాను. ఇంటి కాపలా దానికి ముందునుంచీ అలవాటులేదు. అలాగ భీకరంగా కనబడుతూ నీకు చేదోడు, వాదోడుగా వుంటుంది నీమీది ప్రేమకొద్దీ ఇస్తున్నానుగానీ మరివక కారణం చేతగాదు...."

"ఒద్దులే బావా...." అన్నాడు ఈశె సూరి.

అతను అలాగ అంటూ, తనకేసి చీదరింపుగా చూసినందుకు బొబ్బిలి మనస్సు విలవిల్లాడి పోయింది అంత కొరగాని బతుకయిపోయిందా నాదీ? అని అది గింజుకుంది స్తంభం ప్రక్క నిల్చుని.

'దీన్ని తీసుకొని వెళ్ళకపోతే నీ కమానే రద్దు అయిపోతుంది ..." అని హెచ్చరించాడు.

ఆ మూలస్తంభం పక్క నిల్చునివున్న అరసవిల్లి ఇదంతా గమనించి ఈశెసూరికేసి చూసి వెటకారంగానవ్వేడు.

మా రాజుగారు మా కానిమనిసి తిండి దండుగ అని చెప్పి బేపిని ఆ డెంకాడ రాజుకి సేక సెక్కంగా అంటగట్టేస్తన్నాడు—అనుకున్నాడతను.

"సరే బావా, బొబ్బిలిని తీసుకువెళ్తాన్లే...." అన్నాడు ఈశె సూరి.

'ఫకీరుబాబూ.... ఇసుంటారండి. సిన్నమాట' అంది బొబ్బిలి.

ఏటే నీ గోల...." అంటూనే దానికి దగ్గిరగా వెళ్ళాడు. ఫకీర్రాజు.

"మరేం లేదూ! నాకు పెతిరోజుకూడా దుమ్ము పిసర. మాంసంపిసరా తగలాలని సూరిబాబుకి గట్టిగా సెప్పండి. పుట్టిందగ్గిర్నించి అలవాటుఅయిపోయింది. తీరామోసి అక్కడికి వెళ్ళిన తరువాత ఎండు మిరపకాయ, గంజినీళ్ళుపోస్తే మర్యాద దక్కదనీ చెప్పండి.అది నిష్ఠూరం మేలు ...." అన్నది బొబ్బిలి నెమ్మదిగా. ఖచ్చితంగా.

"సదేలెద్దు... డెంకాడవారికి పెద్దంతరం, చిన్నంతరం తెలుసు. కుక్కలకి లోటుజేసే కుటుంబంకాదది. నువు గాబర పడకు"

"బావా. నువు ఇచ్చింది తీసుకెళ్తున్నాను. మరి నేను కోరింది కూడా నువు ఇవ్వాలి సుమా...." అన్నాడు ఈశెసూరి.

# (థాం)క్యూలు

ప్రతి పచారు కొట్టు ముందూ
గతిలేని ప్రజల మితిలేని 'క్యూ'లు
ప్రతి కిరాణం కొట్టు వెనుకా
అతి రహస్యంగా పంపకాలు 'థాంక్యూ'లు !?

....నెల్లుట్ల

'అడుగు బావా. నీకు అడ్డులేదు. మిగిలిన మూడు కుక్కల్నీ కావాలంటావా? మొత్తం ఆలమందలోవున్న కుక్కలన్నీ కావాలంటావా? అడుగు నీ ఇష్టం. నీకు అడ్డులేదు ...."

"అబ్బెబ్బె. కుక్కలు కాదు. మీ అరసవిల్లి గాడ్నిఇచ్చి"

"నౌకర్నా. తీసికెళ్ళు. నీకుఅభ్యంతరం లేదు. అడ్డులేదు"

"నన్నా. డెంకాడా?" అని అనుమానంగా అడిగాడు అరసవిల్లి. "అవున్నా. నిన్నే. డెంకాడే. అక్కడ కొదవుండదు. వారి లోగిళ్ళలో కూడా మన మర్యాదలన్నీ వుంటాయి. నేనిస్తున్నట్టే నీకు జీతం. బత్తెం. పండగ బరాతా అన్నీ కూడా ఇస్తారు. నీకు ఎలాగా అమ్మా బాబూ. పెళ్ళి పెటాకులు లేవు గదా. వెళ్ళు." అన్నాడు ఫకీర్రాజు.

"ఇపుడు వాడికి జీతం ఎంత బావా?"

"ఏడాదికి మూడు పుట్లు గింజలు. వందరూపాయలు జీతం. మూడుపూట్ల తిండి. పండక్కి జతబట్టలు."

"నేను నాలుగుపుట్ల గింజలిచ్చి. నూటయాభై రూపాయల జీతమిస్తాను. తిండీ. బట్టలూ సరే. చిరిగిపోయిన నాబట్టలన్నీ కూడా వాడికే. సరేనా?"

"సరే దివాణానికి నచ్చినట్టు చెయ్యండి."

మరేం మన అరసవిల్లి కూడా వుంటే నాసంరక్షణకు ఎటువంటి లోటూ వుండదు—అనుకుంది బొబ్బిలి.

"ఒరే అరసవిల్లి. నేను తన్నమంటే ఫకీరు బావను తంతావురా?" అని ఈపెసూరి అడిగాడు.

"సితం మారాజా. మీ దివాణంలో వున్నాను గాబట్టి తవురు గోరు చెప్పిన పని ఏదైనా చేసేస్తాను. ఫకీర్రాజు గోర్ని తన్నమని చెలవా?" అని చాలా వినయంగా అడిగాడు అరసవిల్లి

"అక్కర్లేదు. ఊరికే అడిగాను. బండి కట్టమను." అన్నాడు ఈపెసూరి.

"చూశావా బావా. నౌకరీకి ఎటువంటి తరిఫీదిచ్చేనో?" అనడిగాడు ఫకీర్రాజు మీసాలు దువ్వుకుంటూ.

8

నడుస్తున్న సవారీ బండిలో దర్జాగా కాలు మీదకాలు వేసుకుని కూర్చున్నాడు ఈపెసూరి.

సవారీ బండిని చలాకీగా లాగుతున్న మైసూరెద్దుల ముందు బండితోలే మనిషి వేగంగా నడుస్తున్నాడు.

బండి కోరుకొండ సమీపంలో వుంది.

సంధ్య వెల్తురు అలుముకుంటోంది.

"ఒరే అరసవిల్లీ" అని పిల్చేడు ఈపెసూరి.

"చిత్తం మారాజా" అన్నాడు అరసవిల్లి దగ్గిరగా వచ్చి.

"నీకు జీతం నూటయాభై అన్నాను గానీ రెండొందలిస్తాన్లే. అలాగే నాలుగు పుట్లగింజలు కూడా ఇస్తాను. జాగ్రత్తగా మసలుకొంటే ఇంకా పెంచుతాను." అన్నాడు ఈపెసూరి.

"చిత్తం మాప్రభూ." అన్నాడుఅరసవిల్లి పొంగిపోతూ.

"నీకేం పని కూడా వుండదు. హమేషా నాతో వుంటే చాలు. మీఫకీర్రాజులాగ డాబులు మనిషిని గాను నేను. మాచెడ్డ దర్జాయైన రాజుని నేను."


"నాకు తెలుసు మారాజా! మా ఫకీర్రాజేం రాజండి. బురదరాజు. అనకూడదు గానీ పెటకారీ మనిసండి. నాగింజలు నాకివ్వడానికి మూడుపెరువుల నీళ్ళు తాగిస్తాడండి. తవరిందాక తన్నమని అన్లేదు గానీ తన్నమంటే పెద్దదెబ్బలు కొట్టేసేవాడినండి. నాలుగు తన్నీసిపోదును. ఇప్పుడైనా తమరు చెలవిస్తే వెనక్కెళ్ళి తన్నీసి పారొస్తానండి."

"నీగుణం కనిబెట్టే విన్ను లాక్కొస్తున్నాను. అయితే ఫకీర్రాజు బురదరాజంటావు."

"సిత్తం మారాజా! తవురిగోరికి తెలీని సంగతి కాదు గానండీ. అంతా అరిపోయినా మాఫకీర్రాజుకి బుద్ధి రాలేదండి. ఎంకా కోడిపందాలంతాడండి. ఎంకా పేకాట ఆడతాడండి. బూవంతా తనఖాల కిందే వుందండి. కాని ఎంకా మనిసికి తెలివి రాలేదండి. కుక్కలూ. టుపాకీ వేటా వదల్నేదండి. ఒక పక్క గోసి జారిపోతున్న దరిజాలంతాడండి." అన్నాడు అరసవిల్లి హుషారుగా.

"నీజీతం మరో వందరూపాయలు పెంచుతున్నాన్రోయ్ నీవాలకం బాగా నచ్చింది." అన్నాడు ఈపెసూరి.

"సిత్తం మాప్రెభూ. జీతం దబ్బులు నానేటి జేసుకునేది.



## అపనమ్మకం

విడిగా ఉన్న పూలని కలిపే దారం
రెండు కాగితాలను ఒకటి చేసే గుండుసూది
మనిషి తయారు చేసేడంటే
నాకెందుకో నమ్మబుద్ధి కాదు;
ఎందుకంటే తరతరాలుగా అతడు
రెండు మనసుల్ని విడదీయడానికి
ప్రయత్నించని రోజు లేదు ॥

—ఫణి

తవురిగోరికి దయుంటే ఒక మడిసెక్క ఇప్పించండి. దున్నుకోని తవురి గోరి కాడ ఇసివాసింగా పడుంటాను."

"అలాగేలే. నువు నాకు నచ్చినట్టు పన్జేస్తే ఒక ఎకరా భూమి నీపేర్న రీస్ట్రీ చేస్తాను."

"సితం మారాజా! రాజుగోరంటే తవురుగోరుకాని మా వూరి రాజులేం రాజులండి! పద్దుకు మాలిన రాజులు. ఒక్కడికీ పని పాటా నేదండి. ఎంతసేపూ సావిళ్ళలో కూకుడోని పోరంబోకు కబుర్లేనండి. నోగిళ్ళు కానా మట్టుకు పాడొడి పోయినాయండి. దొబ్బితినేసి కూకుంటే ఏటొద్దండి. ఇంత సెడిపోయినా పొగరు తగ్గనేదండి." అన్నాడు అరసవిల్లి.

"అన్నట్టు నువు నాఒంటి మీద ఎందుకురా అరసవిల్లీ చెయ్యి జేసుకున్నావు?" అని చాలా ప్రశాంతంగా అడిగాడు ఈశ్వెసూరి.

అరసవిల్లి ఇబ్బంది పడుతూ నవ్వేడు.

"ఈ తప్పు కాయండి బావూ. జీతవిస్తున్న లంజికొడుకు ఏపని జెప్పితే ఆపని సెయ్యక తప్పుతాదా మారాజా."

"అవునవును" అని ఒప్పుకున్నాడు ఈశ్వెసూరి. అని బొబ్బిలికేసి చూసి.

"ఏం బొబ్బిలీ! కాళ్ళు పీకుతున్నాయా?" అని వెటకారంగా అడిగాడు.

బొబ్బిలికి ఆమాట వినిపించలేదు. అది డెంకాడలో ఈశ్వెసూరి ఇంటిలో భోజనం ఎలాగుంటుందో అనే విషయం మీద ఆలోచిస్తున్నాది.

సరైన వంట్రాజున్నాడో లేదో. తినేవి నాలుగుమెతుకులైనా నోటికి కమ్మగా వుండాలి. సూరిబాబు వాటం చూస్తే ఎందుసేపల్తో సరిపెట్టేసుకునే రాజులాగున్నాడు. ఎలాగుంటుందో పరిస్థితి అని అది ఆందోళన పడటం మొదలు పెట్టింది.

"డెంకాడ వెళ్ళగానే కరణాన్ని పిల్చి నీపేర్న ఒక ఎకరా పల్లపు భూమి రాయిస్తాను. వున్నన్నాళ్ళు విశ్వాసంగా పడివుండు." అన్నాడు ఈశ్వెసూరి అరసవిల్లితో.

"సితం బాబయ్యా! తవురి దయ"

కాసేపు ఈశ్వెసూరి ఏమీ మాట్లాడలేదు.

అరసవిల్లి చేతులు రెండూ వెనక్కి కట్టుకొని సాధ్యమయినంత వినయంగా, విధేయంగా, వేగంగా బండివెనకాల నడుస్తున్నాడు.

"ఒరే అరసవిల్లీ! నీకు నాదగ్గిర పనిచెయ్యడం ఇష్టమేనా?" అని హఠాత్తుగా అడిగాడు ఈశ్వెసూరి.

"సితం మారాజా! నాలుగొందలు జీతవిచ్చి, నాలుగు పుట్లు గింజలిచ్చి, ఎకరాభూమిచ్చే రాజుగోరి కాడ పన్జెయ్యడం అదురుష్టవే గదా మాప్రభూ! నాకు ఇష్టవేనండి."

"కానీ నువు నాదగ్గిర పన్జెయ్యటం నాకే ఇష్టంనేదు. నిన్ను పన్లోంచి తీసేసేను. ఇంక నీ మొహం నాకుచూపించకు."

నడుస్తున్న అరసవిల్లి హఠాత్తుగా నిల్చుండి పోయాడు. అతనికి ఏం జరుగుతున్నదో అర్థంకాలేదు.

ఈశ్వెసూరి కాలు మీద కాలు సర్దుకుని హాయిగాపోతూ మూడు గుర్రాల బీడీ ముట్టించాడు. బండి నడుస్తున్నంత మేరా అతను ఒలక బోసేస్తున్న దర్జా కారి పోతున్నాది.

"ఒరే అరసవిల్లీ" అని పిలిచాడు అతను.

"సితం...." అని అరసవిల్లి పరిగెత్తుకొని వచ్చాడు.

"నిన్ను పన్లోంచి తీసేసాను....పో...." అన్నాడు ఈశ్వెసూరి.

అరసవిల్లి మళ్ళీ నిల్చుండి పోయాడు. బండి ముందు కెళ్ళి పోతుంది.

—పాపం అరసవిల్లికి అన్యాయం జరిగిపోయింది. నాకంటే వద్దంటే బువ్వ దొరుకుతాది కానీ ఈ అరసవిల్లిగాడికి దిక్కేటి? దేవుడే దిక్కు-అనుకొంటూ బొబ్బిలి కూడా బండితో పాటు ముందుకు సాగిపోయింది.

రాసనంజి కొడుక్కి పిసరంత వెర్రిగానీ వుండేటి సెప్మా. కావాలని తీసుకొచ్చినాడు, జీతం పెంచినాడు, అంతన్నాడు, ఇంతన్నాడు కడాకి దొబ్బిమంతన్నాడు. ఏటి జెప్మా ఈడి బుద్ధి. ఫక్కీరాజెంత ఇదిగా జూసుకొనేవాడు. నాను ఆడికింద నౌకర్నా. ఆడు నా కింద నౌకరా అని తికమక పడిపోయివోడ్ని. అంత అబిమానంగుండేవోడు మా ఫక్కీరాజు. ఈ జెస్టనంజికొడుక్కి ఆడికీ పోలికేటి—అని నిల్చునే ఆలోచనలో పడిపోయాడు అరసవిల్లి.

సవారీ బండి క్రమ క్రమంగా దూరమవుతోంది.

అటు వైపే చూస్తూ అలాగ నిల్చుండి పోయాడు అరసవిల్లి.

కాసేపటికి బండి మరింత దూరం అయింది.

సరే. ఈడి నౌకరీ నాకు నెక్కేటి. ఇంటికి పోదాం—అని అరసవిల్లి అనుకుంటూండగానే సవారి బండి ఆగింది.

ఈశ్వెసూరి చేయి వూపి అరసవిల్లిని పిల్చేడు.


అమ్మ. రాసోడికి మళ్ళీ మనసు మారినట్టుంది—అనుకోని ఉరుకుల, పరుగులమీద బండి దగ్గరకు వెళ్ళాడు అరసవిల్లి.

"ఏంరా. ఇకనుంచైనా బుద్ధిగా వుంటావా?"

"సీతం మారాజా."

"నా వంటి మీద మళ్ళీ ఎన్నడైనా చెయ్యి వేస్తావా?"

"లేదు మా ప్రభో...."



"ఫకీర్రాజు నీకు జీతం ఎంతిచ్చేవోడు?"

"రెండు పుట్లగింజలూ వందరూపాయలూ నండి"

"నేనెంత ఇస్తున్నాను?"

"నాలుగు పుట్ల గింజలండి, నాలుగొందలు జీతవండి ఎకరా భూమండి...."

"ఫకీర్రాజు దగ్గర మానేసినందుకుబాధ పడుతున్నావా?"

"ఆ! వందరూపాయల కొలువు పోతే ఎంత, వుంటే ఎంత బాబూ"

"నా ఒంటిమీద సెయ్యేయ్యడం తప్పేనా?"

"నా తల కొట్టి మొలేసీయండి మారాజా"

"నా దగ్గర నౌకరీ పోతే నీకు ఎలాగుంటాది?"

"నష్టం కద బాబయ్య! కానా బాద పడిపోతాను. ఇంత జీతం, ఇంత మడిసెక్క నేను నా జన్మలో సంపాదించుకోగల్నా తండ్రీ. ఈ కొలువు పోతే నా పాణాలు పోయినట్టే కదా మారాజా....?" అన్నాడు అరసవిల్లి.

"అయితే నీ ప్రాణాలు పోయాయి. నా ఒంటిని తాకిన వాడెవడైనా నేను క్షమించేది లేదు" అన్నాడు ఈశె సూరి.

జందెం వసుకు నరికేదనా నంజికొడుకుని అనుకున్నాడు అరసవిల్లి నిబ్బరించి పోయి కసిగా.

సవారీ బండి ముందుకు సాగిపోయింది. అరసవిల్లి వెనక్కి పడి పోయాడు.



## 9

సవారీ బండి మలుపుతిరిగే వరకు అరసవిల్లి కనిపిస్తూనే వున్నాడు. తర్వాత మరి అగుపించలేదు.

దెబ్బకి దెబ్బ తీసేను. పూసపాటివారి బిడ్డ పౌరుషం సంగతి జగత్తుకి ఇంకా పూర్తిగా తెలిసిరావాలి. హాఁ! అని మీసం మీద చెయ్యివేసి దువ్వుకున్నాడు ఈశె సూరి.

నాలుక వేలాడేసుకుని బండివెనుక గుంటు పరుగు పెడుతోంది బొబ్బిలి.

'తొందర పడకు నీ పనికూడా పడతాను. నిన్ను చూసి జడుసుకోవాలా? మీ రాజును జూసి భయపడాలా. ఏవిట్రా మీ అలమందవారి గీర్వాణం?' అనుకున్నాడు ఈశెసూరి.

కోరుకొండ జంక్షన్ వచ్చేసరికి ఈశెసూరికి దివ్యమైన ఆలోచన వచ్చింది.



చిరునవ్వు నవ్వి బండి ఆపుజెయ్యమన్నాడు. దిగి-బండి తోలే మనిషితో—ఇప్పుడే వస్తాను బండి పక్కకి తీసి నిలబెట్టు—అనిచెప్పి తోవలో వున్న ఒక డాబా ఇంటికి వెళ్ళాడు.

ముందు వరండాలో దీపంకూడా వెలిగించుకోకుండా ఒక మీసాల మనిషి కూర్చునున్నాడు.

"మాది అలమండండి.... ఫకీర్రాజంటారు నన్ను." అన్నాడు ఈటె సూరి.

కుర్చీలో మనిషి లేచి నిల్చున్నాడు—

"ఎవిన్నాను తమరి పేరు విన్నాను.గానీ దర్శనం చేసుకోలేక పోయాను. సంతోషం. దయచేయండి. ఏమిటి ఇలాగ అసుర సంజవేళ నా లోగిటికి దయ చేసారు...." అన్నాడు మీసాల ఆసామీ—

"జరుగురు పని తగిలింది.... మీ ఊరు వచ్చేసరికి తమరిపేరు స్ఫురించింది. సరే మన జగన్నాధరాజుగారున్నారు గదా అని స్థిమితపడి ఇలాగ వొచ్చేసాను...."

"శెలవియ్యండి. ఏమిటి తమకు నేను చేయగలిగిన సేవ...."

"ఏంలేదు. పీకలమీదకి లెక్క అవసరం అయింది. ఉపాయాంతరంలేదు. తిరిగి అలమండ వెళ్ళే వ్యవధి లేదు. ఒకటో రకమైన సవారీబండి, మైసూరెద్దులూ వున్నాయి....వాటిని తమరు తీసుకొని ఓఅయిదొందలులెఖ్క ఇప్పిస్తే తమరు నాకు మహోపకారం చేసినటువంటివారు అవుతారు. నేను ఇట్నుంచి ఇటే విజయనగరం వెళ్ళిపోవాల్సిన జరుగురు పని వుంది....తమరు తప్ప మరో ఉపాయం ఇక్కడ లేదు...."అన్నాడు ఈటెసూరి.

మీసాల జగన్నాధరాజు ఆలోచనలో పడిపోయాడు.

"బండి, ఎడ్లు జంక్షన్‌లో వున్నాయి. తమరు సందేహించనక్కరలేదు.... సావకాశంగా తమకు సమస్య మనవి చేస్తాను. ఇపుడు ఆఘ మేఘాలమీద వెళ్ళిపోవాలి. ఈ బండి ఎడ్లు తమరు ఖరీదుచేస్తే బొబ్బిలి అనే కుక్కని కూడా తమకి ఇప్పటికిపుడు సమర్పించుకోగలను. జంక్షన్‌లోకి వచ్చి తమరు బండిని పరీక్ష చేసుకోండి. నాకు కావాల్సింది అయిదు వందలు, కాబట్టి ఆ డబ్బుకు తమకు ఇచ్చేస్తున్నానుగానీ నాకు వాటికి అయిన ఖర్చు ఎకరా భూమి."

మీసాలు రాజు మీసాలు గోక్కున్నాడు. ముక్కు చీదుకున్నాడు.

"పదండి చూద్దాం" అన్నాడు.

అతనొచ్చి సవారీ బండినీ, ఎద్దులను చూశాడు.

తలపంకించాడు.

మూడు వేలైనా చేస్తాయి—అని నిర్ణయించి అక్కడ నిల్చున ఒకమనిషిని ఇంటికి పంపి డబ్బులు తెప్పించి,

"నాలుగొందల యాభై వుంది. తరువాత మరో మాట అనకండి. నామనసు క్షోభిస్తుంది. బండీ ఎడ్లని చూసి కాదు. తమరి ప్రతిష్టని బట్టి మారు మాట్లాడకుండా తీసుకుంటున్నాను" అన్నాడు.



ఈటెసూరి ఆ డబ్బులు అందుకుని "ధన్యవాదాలు. నాకు డబ్బులంటే ఖాతరీ లేదండి. నా ప్రతిష్ఠ తమరు వినేవుంటారు. మహాపెంకి మనిషిని. శలవు. ఇదిగో బొబ్బిలి. మహాలక్షణమైన కుక్క. స్వీకరించండి."అన్నాడు.

మీసాల రాజు బొబ్బిలిని చూసి గతుక్కుమన్నాడు-

గరిసెడు ధాన్యం పూటకు తినిసీటట్టుంది, దండగ దండగ-అనుకుని -

"చిన్నింటి వాడ్ని. అటువంటి దర్జాయైన కుక్క అల మందకి చెల్లుబాటు అవుతుందిగానీ నాకు కాదు. దాన్ని తమ దివాణంలోనే వుండనివ్వండి" అన్నాడు మర్యాదగా.

ఈశ్వెసూరి బండి తోలుకు వచ్చిన మనిషిని పక్కకి పిల్చి అతని జబ్బ చేత్తో పుచ్చుకుని.

"జగన్నాధ రాజు గారూ....బండిని తమరు తోలించుకు వెళ్ళండి." అన్నాడు.

ఫక్రీరాజు బండి మనిషి కంగారుపడి పోయాడు.

"నోరు మూసుకునివుండు. లేదాబాకుపెట్టిపొడిచేస్తాను.... ఖబడ్దార్" అని అతన్ని గదమాయించాడు ఈశ్వెసూరి.

జగన్నాధ రాజు బండి తోలించుకుని వెళ్ళిపోయాక అలమండ మనిషిని వదిలి జేబులోంచి డబ్బులు తీసి

"ఇవిగో. నాలుగువందల యాభై రూపాయలకు బండీ, ఎద్లు అమ్మి పారేశాను ఈ యాభై నువు తీసుకోని మిగిలినవి మీరాజు మొహానకొట్టు. డెంకాడ సూరిబాబు గారితో జట్టీ పెట్టు కుంటే ఖబడ్దార్ అని చెప్పు. లేకపోతే నన్ను బలవంతంగా గదిలో తోసేసి తలుపు వేసేస్తారా? గుండేపి కొట్టేస్తానని బెదిరిస్తారా- తొక్క తీసేస్తానని చెప్పు. సూరిబాబు గోరంటే సిన్నింటోరు కాదు బాబుగారు అని చెప్పు. జన్మలో నేను మళ్ళీ మీఫకీరు గుమ్మం తొక్కనని చెప్పు. తెలిసిందా." అన్నాడు ఈశ్వెసూరి.

బండి మనిషికి నోరు పెగల్లేదు.


ఏమీ అనలేక చేతిలోని డబ్బులకేసి గుడ్లప్పగించి చూస్తూ వుండి పోయాడు.

ఓలమ్మ ఓలమ్మ గోరం గోరం—అంటుంది అతని మనసు.

అంతలోకి విజయనగరం వెళ్ళేబస్సు గోలగోలపెడుతూ వచ్చి ఆగింది.

"బసొచ్చింది" అంటూ ఈశ్వె సూరి పరిగెత్తాడు.

బొబ్బిలికూడా వెనకాలేపరిగెత్తింది అందరికన్నా వెనుక బస్పెక్కి మెట్లమీద నిల్చుని. తన వెనుకే బస్సులోకి ఎక్క పోవడానికి సిద్ధంగా వున్న బొబ్బిలిని చూసేడు ఈశ్వె సూరి.




"ఏమె నిన్ను చూసి జడుసుకోవాలా? నువు వేటకి పనికి రావా? కాపలా కూడా చేతకాదా? పీకల్దాకా మెక్కి బొరవి ఎదు కొని తిరుగుతావా. నీకు రోజూ మాంసంకూర గావాలా?" అని రెట్టించి అడిగాడు.

బొబ్బిలి ఏమీ అనలేదు. తోక ముడిచేసి అరుస్తుంది.

బస్సు బయలుదేరడానికి కదిలింది.

"బస్సెక్కు!" అన్నాడు ఈశ్వెసూరి మెట్లు ఎక్కిపోయి నిల్చుని.

బొబ్బిలి కంగారుగా బస్పెక్కి మెట్లదగ్గరే నిల్చుంది.

బస్సు బయలుదేరి వేగం పుంజుకోవడానికి ఒకసారి మూలిగింది.

"మీ రాజు పోరంబోకు. మర్యాద తెలీని మనిషి. నువు తిండి దండుగ కుక్కవి. వేటకి పనికిరాని కుక్క బతకడం అనవసరం. నీకు రోజూ మాంసం కూర బెట్టి కంచెడు బియ్యము పెట్టడానికి నేనేం అచ్చున్నానా? నిన్ను చూసి జడుసుకోవాలా? ఇదిగో ఈశ్వె సూరి దెబ్బంటే ఏమిటో చూడు...."అని మెట్ల దగ్గర నిల్చున్న బొబ్బిలిని కుడి కాలుతో అదిపెట్టి ఒక్క తన్ను తన్నేడు.

వేగంగా వెళ్తున్న బస్సులోంచి ఒక్క దెబ్బకి ఎగిరి అవతల పడింది బొబ్బిలి.

## 10

బస్సులోంచి ఒక్క వూపున కిందపడిన బొబ్బిలి ఎవరైనా చూసారేమోనని కంగారుగా ఇటూ అటూ చూసింది.

ఎవరూ తనని గమనించినట్టు లేదని ధీమా వచ్చాక లేచి నిల్చుంది.

—చూసినా బస్సులోంచి లంఘించి దూకేనని అనుకుం టారుగాని. ఆ సూరిగాడు తంతే కింద పడ్డానని తెలుసుకోలేరు. బస్సులో వున్న వాళ్ళకి మాత్రమే ఆ వాస్తవం తెలుసును.మిగి లిన ప్రపంచం ఎరగదు. సత్యం తెలిసిన మనుషులు ఎంత తక్కువ మంది వుంటే అంత మంచిది—అని తర్కించి ఒళ్ళు దులుపుకుంటూ మరో అనుమానం వచ్చి అలాగే నిల్చి పోయింది.

అన్నట్టు ఇందాక ఆ డెంకాడ గాడిద కొడుకు ఎడం కాలితో తన్నాడా. కుడికాలితో తన్నాడా? కుడికాలితో అయి వుం టుందిలే. కుడికాలితోనే తన్నినట్టుందిలే. ఎడమ కాలితో ఈ వీర బొబ్బిలిని తన్నేటంత ధైర్య సాహసాలు ఈ భూప్రపం చకంలో ఎవరికున్నాయి.... ఎవడికి అంత మగ్గదూర్ వుంది అని మళ్ళీ సమాధానపడి. వంటికి పట్టిన దుమ్మును దులుపుకునే కార్యక్రమాన్ని పూర్తి చేసింది.

-నిజానికి నేనంటే కేవలం ఈ దేహం మాత్రమే కాదు గదా!

నా యందు భగవంతుడున్నాడు.

ఈశ్వె సూరి యందు భగవంతుడున్నాడు.

కాబట్టి ఈ తన్నడం తాపులు తినడం అనేటటువంటిది భగవంతుడి వ్యవహారం.

మనం నిమిత్త మాత్రులం తప్పించి మరోటి గాదు.

అందుగురించి.

ఇందు మనకు అవమానం లేదు.

మన జాతి గౌరవానికొచ్చిన లోపం కూ ఏమీ లేదు- అని తర్కించి.

మనకేమోయి.మనం తోక దర్జాగా ఎత్తుకునే తిరగొచ్చు

అసలు తన్నవలసిన అవసరం ఏమొచ్చిందోయి—నన్ను తీసుకు వెళ్ళడం ఇష్టం లేకపోతే ఆమాట నిర్మొగమాటంగా నాతోనోటితో చెప్పవచ్చునుకదోయి. దేవుడిచ్చిన నోరుండగా కాళ్ళతోనూ, చేతుల్తోనూ, కర్రలతోనూ మాట్లాడటమెందుకో నాకు బోధ పడ్డం లేదోయి. నేనేమైనా నీవెంట వడ్దానా? మా ఫకీరింట భోజనం లేదై వొచ్చేనా? కన్నకొడుకు లాగ చూసుకునే వాడు ఫకీరు.

అసలు ఫకీరు యెంత యోగ్యుడోయ్? ఎప్పుడైనా తప్పనిసరి అనుకుంటే కర్రతో అలాగ నొప్పి తెలీకుండా కొట్టేవాడు గాని కాలెత్తి తన్నడం అనే మాటే వుండేది గాదు. ఏవో చిన్నభిన్న అంశాల మీద మాకు చిన్నా చితకా గొడవలు అయ్యేవి గాని ఫకీరు యవ్వారమే వేరు. నా దగ్గరున్న అతి చనువుకొద్దీ నాకు వేటంటే భయం అని హాస్యాలాడే వాడనుకో. అది మా చనువు వల్ల గానీ మరి వక కారణం చాతగాదు-

నడుస్తూనే వుంది బొబ్బిలి.

వేటకి పనికి రాని కుక్కకి తిండి దండగ-అని ఈబెసూరి అన్న మాట బొబ్బిలికి గుర్తుకొచ్చింది.

దీనంతటికీ ఆ ఫకీరు వెధవ చెప్పిన మాటలే కారణం. ఫకీరు గౌరవించలేదు గాబట్టీసూరిగాడికి అలుసైపోయాను. యావైనా సరే ఫకీరూ ఇంక నీమొహం చూడనోయి.నీతోడూ. నీతోడు లేకపోతే నేను బతకలేను గనక హు! నాకేటి? నాపెంకి తనం. నావనోడి తనం నీకు తెలీదు. అలాగ కొండల్లోకో, అడవుల్లోకో వెళ్ళిపోయానంటే కావాల్సినంత వేట. ఎప్పటికప్పుడు తాజా వేట తాజా మాంసమూను—అనుకుంటూనే దూరంగా కనిపిస్తున్న కొండల్లోకి చూసింది.

అవి ముసురుకొంటున్న చీకటిలో బ్రహ్మాండమైన ఒంటి పం ల్లాగ కనిపించేయి.

—కొండల్లో లైట్లుండవు

పడుకోవడానికి పడక కుర్చీ వుండదు

వంట్రాజు వుండదు. వేట చేసినా వొండిపెట్టే వాడెవడోయ్?

అదీగాక కొంచెం బయ్యవేస్తుంది.

ఫలానా గమ్యం అని కాకుండా చిరాకుగా నడిచింది.


అలమండ వెళ్ళకూడదు నామోషీ పని.

దెంకాడ వెళ్ళకూడదు. వెళ్ళినా ఆటోరు దక్కదు.

ఆకలి వేస్తున్నట్టుగా వుంది

ఈ రాత్రికి భోజనం ఎక్కడ చెయ్యడమా అనేది సమస్యే వేళకి చక్కగా భోజనం అమరి పోతే నేను బ్రహ్మని కూడా లెఖ్ఖచేసే దాన్ని గాదు.






అంత పెంకి కుక్కని

అలాంటి లాంటి దాన్ని గాదు—

రోడ్డుకు కుడి పక్కగా వున్న తాటి చెట్ల వరుస లోంచి దూరంగా దీపాలు కనిపించేయి

అనాలోచితంగానే బొబ్బిలి అటు నడిచింది.

ఏదో కుగ్రామం.

మూడు నాలుగు వరుసలలో నలభై ఏభై గడప లున్నాయి.

ఆ ఊరి కుక్కలు బొబ్బిలి భీకరాకృతి చూసి జడుసుకుని తోకలు ముడుచుకొని పొలిమేర వరకూ పారిపోయి అక్కడ్నించే అరవడం మొదలు పెట్టాయి.

బొబ్బిలి జోర విరుచుకొని, తోక దాదాపునిటారుగా లేపి ఆ గ్రామంలో సింహం లాగ ప్రవేశించింది.

ఊరి మధ్యలో ఓ గంగరావి చెట్టు మొదట సున్నంతో కట్టిన అరుగు మీద కొందరు కూర్చుని వున్నారు. ఆ చెట్టు పక్క పాతకాలపు వీధి లాంతరు వెలుగుతోంది.

బొబ్బిలి ఆ లాంతరు వెలుగులోకి వెళ్ళి నిల్చుంది.

"ఓలమ్మోలమ్మ! ఎంత కుక్కున్నాదిరా! నాయినా"

"ఆహా. ఏది లేపిరా తాతా! గుర్రంవంతున్నాది. ఎవల్దో గాని."

"సూద్దా చోపులా! తల్లి మాలచ్చి ఎంత కుక్కున్నాదో" ఇంత జబర్దైన కుక్కని నా జనమలో సూద్దేదు. అహాహా. ఏం కుక్క ఏం కుక్క...."

"మనూర్లోనూ వున్నాయి కుక్కలు.... ఏం కుక్కలు. పెత్తరా కుక్కలు. కోళ్ళు దొబ్బిపోయే కుక్కలేగాని దీనిపాటి సాపైన కుక్క ఒక్కటి నేదుగద."

"యేట కుక్క అయి వుంటాది. దాని తీవి చూడు. ఇలాంటి కుక్క ఊరికి ఒక్కటుంటే సాలు. మాగాననైన కుక్క.... పరాకున సూస్తే కల్ల పిందువమకుంటారు."

"దీన్ని జూసే కావాల్లా మన పెత్తరా కుక్కలన్నీ ఊరొదిలి పొలిమేరవతలికి పారిపోయినట్టున్నాయి."

"ఏదేదో జాతి కుక్క. ఇది మామూలు కుక్క గాదు. ఇది వింతంత కుక్కగూడా గాదు, నానిలాంటి కుక్కని ఓపాలి ఓ ఇంగ్లీసు సిన్మాలో జూసేను. పదేనిది, ఇదేనది."

ఆ గ్రామ ప్రజల మాటలకు బొబ్బిలి పులకరించి పోయింది. దానికి ఏడుపు కూడా తన్ను కొచ్చింది.

—మనుషుల్లో మంచి వాళ్ళు ఇంకా వున్నారనడానికి మీ వూరే తార్కాణం. ఇంకా ఈ భూమ్మీద వానలు పడుతున్నాయంటే మీవంటి సత్పురుషులే కారణం.

గొప్పదనాన్ని జాతిని చూడగానే పోల్చుకోవడమే కాకుండా దాన్ని ఏమాత్రం దాచ కోకుండా మొహం మీదే వ్యక్తం చేయడం మీకే చెల్లింది.

మా పకీరూ వున్నాడు.

వేలకివ్వి దుమ్ములూ. ఇంత ముద్దా పడేశేవాడు గాని యెన్నడైనా ఒక్కమాట మెచ్చికోలుగా అన్నాడా?

ఏపరంతైనా పొగిడేడా?

లేదు లేదు.

అసలు పొగిడేవాళ్ళు లేని ఊరు ఊరే కాదర్రా.

ఊరంటే మీదే వూరు.

మనుషులంటే మీరే మనుషులు.

వీలైతే ఇంక నా శేషజీవితాన్ని మీ మధ్యే గడిపేస్తాను. వీలు కాకపోతే రెండ్రోజులకొకసారైనా మీ వూరొచ్చి మిమ్మల్నందర్నీ పలకరించి వెళతాను—

బొబ్బిలికి ఆనందాతిశయంతో వేళ తెలియలేదు.

వళ్ళు కూడా తెలియలేదు.

చెవులు రిక్కించి. జోరవిరచి. ఛాతీ పొంగింది. తోక రకరకాలుగా ఆడించి. కండరాలన్నీ బిగబెట్టి రకరకాల విన్యాసాలు చేసి తన బలదర్పాన్ని ప్రదర్శించింది.

ఆకలా దాహమా
చింతలా వంతలా
ఈ కరణి వెర్రినై
ఈ పీట తిరుగాద
ఆకలా దాహమా—

అని కూడా బొబ్బిలి అనుకుంటున్న వేళ—

"ఇదేం కుక్క. దీని అమ్మా తాతలాంటి కుక్క మా జగిలీడి పింతండ్రి కాడున్నాది. కుక్కంటే అదీ కుక్క. ఎర్ర బట్టతూన. సూద్దానికి పెత్తరా కూనలాగే కనబడతాది గాని ఇంతంత కాయిదా గాదు. ఆ కుక్కొచ్చిన కాడ్నించి మరి ఆ యూర్లో దొంగాటకం అంటే నేకుండబోయింది. ఊర్లోకి కాక్కైనా కొత్తగా ఒచ్చిందంటే అరిసేస్తది. కరిసేస్తాది...."

ఆ మాటలకు బొబ్బిలి మనసు తల్లడిల్లిపోయింది.

వీడెవడోయి. ఈ ఊర్లోకూడా దుర్మార్గులున్నట్టున్నారు. మూర్ఖపు మనిషిలాగున్నాడు. అరిచే కుక్కకీ నాకూ సాపత్యం ఏమిటి? కరిచే కుక్కకూ, నాకూ పోలికేమిటి? ఊరంచరికి కాపలాకాస్తూ బతికే ఆ దిక్కుమాలిన కుక్క ఎక్కడ? దర్జాగా రెండు పూట్లా మాంసం కూరతో బతికే నేనెక్కడ- అనుకుంటూనే ఆ 'దుర్మార్గుడి' వైపు చూసింది.

# శిథిల సత్రం

యుద్ధం : మృత్తికపై మృత్యువు మోగిస్తున్న కరకు నగారా
కాంతి హర్మ్యం ప్రహరీచుట్టూ ఖడ్గప్రహారాల పహరా
క్రోధోజ్వల జ్వాలా గోళాల్ బొగ్గులౌతున్నా
లావా కల్లోలినీ కీలాసరిత్తులు ఎండిపోతున్నా
శిథిల సత్రపు మూల ఒక నిప్పుకొండ యింకా రగులుతోంది
జలంలో
జ్వలత్కాష్ఠ రగిలిస్తోంది
అరె చూడు చూడు
తమస్సును నభస్సు వరకూ కాల్చేస్తోంది

* *

వర్తమానం : వయస్సు మళ్ళి కుళ్ళిపోయిన వాగ్దాన శ్లేష
నిశాముఖాన ఖాండ్రించి ఉమ్మిన శ్లేష్మ
శరీరం తుప్పు పడుతున్నా
టార్గెట్ గురితప్పి పోతున్నా
శిథిల సత్రపు మూల ఒక శతఘ్ని యింకా పొగలుకక్కుతోంది
క్రాంతిని
కాంతిలోకి కుక్కుతోంది
అరె చూడు చూడు
తన తపస్సు, వయస్సునంతా పీల్చేస్తోంది

* * *

విప్లవం : కమిలి కరిగి రాలిపడిన సూర్యుడి సృజ్ఞాళము
బరుల ఉరుల శృంఖలా విముక్త ముగ్ధ మరాళము
రాతల్ని రాతిగోడలకు శిలువేస్తున్నా
పాళీకి రక్తం కపాలంలో ఖాళీ ఔతున్నా
శిథిలసత్రపు మూల నా కామ్రేడు యింకా పాడుతున్నాడు
ఇలాతలంలో
ఖిలం వడపోస్తున్నాడు
అరె చూడు చూడు
యశస్సును హవిస్సులా వ్రేల్చేస్తున్నాడు

* * *

ఈ క్షితిజ చిత్రంలో
నా శిథిలసత్రం ఉనికి ఏ ప్రభుత్వానికీ చెప్పనిప్పుడు
అరరె !
యముడికి పాశం విసురుతున్నాను తప్పుకోండి తప్పుకోండి
-నేను పిచ్చిదాన్ని కాదని, అన్నలారా! ఒక్కసారి ఒప్పుకోండి-

—సౌదామిని

(కవితాజీరుడు కాని "ఒకనాటి శ్రీశ్రీ"కి భక్తితో)

ఆ వ్యక్తి జబ్బల బనీను వేసుకున్నాడు. గ్లాస్కో పంచె కట్టి ఒక చెంగు పైకి లాగి, తొడవరకు కాలంతా బయటకి కనిపించేలాగ పట్టుకున్నాడు.

"ఎవరి వోయి నువ్వు-" అని కొంచెం కడుపుమంటతో అడిగింది బొబ్బిలి.

ఆ మనిషి ఆశ్చర్యపోయాడు-

"నన్నెరగవా? కొవ్వాడబొట్టి కొడుకుని. చింతలచిన్నం నాయుడ్ని. నన్నెరగని మనిషి ఈ పెపంచికంలో నేవుండదు...."

"నీ పేరు ఎన్నడూ నా దగ్గర ఎవరూ ప్రస్తావించ లేదోయి"

"మా యూరి మొత్తం మీద నానే మోతుబర్ని. ఆయి దెకరాల పల్లపు భూవుంది. ఎకరాన్నర మిరపతోట ఏసినాను. రెండు వేల రూపాయిలు వడ్డీకి తిప్పుతున్నాను. రేపు ఎండ కాలంలో పెంకుటిల్లు కట్టించబోతున్నాను. చిన్నసంసార్నిగాను" అన్నాడు చిన్నం నాయుడు దర్పంగా.

బొబ్బిలికి అతడ్ని చూసి నవ్వొచ్చింది. కొంత జాలి కూడా వేసింది.

"నీ పేరు నేను విన్లేదోయి...."

చింతల చిన్నం నాయుడికి తలకొట్టేసినట్టయింది. రచ్చా మీద కూర్చున్న వాళ్ళలో కొందరు వెటకారంగా నవ్వేరు.

"పోనీ కొత్తపేటలో ఎందిరా గాంధీ మొగుడ్నెరుగుదువా? ఆడు మా పెత్తల్లి కొడుకు...."

"అతగాడెవరోయి...."

"ఉంగరాం సిమ్మాద్రి నాయుడ్నెరుగుదువుగదా. ఆడు మా జగిలీడికి సొయానా మేనమావ."

ఆ సిమ్మాద్రి నాయుడు ఎవరని అడిగితే చిన్నం నాయుడు ఏమైపోతాడోనని బొబ్బిలికి జాలేసింది. అందుకని 'ఆహా, అలాగా' అన్నట్టుగా తలవూపింది.

వెర్రిముండ కొడుకులాగున్నాడు. తన పేరూ, తన బోడి బంధువుల పేర్లూ అందరికీ తెలుసుననే భ్రమతో వున్నాడు పోనీలే అనుకుని-

"ఇంత వరకూ నా కీర్తి మాత్రం విని వుంటావు. వీరబొబ్బిల్ని నేనే. నిన్నటి వరకూ అలమండలో ఒక రాజు గారి ఇంటికి పెద్ద దిక్కుగా వుండేదాన్ని.

నేను ఎవరో తెలియక నన్ను ఆ ఊరకుక్కతో పోల్చేవు. తెలివి తక్కువ మనిషివి గదా అని నేను కూడా పట్టించుకోలేదు. నీకంటే కూడా నేను జాతికిపెద్దదాన్ని. కాంద్ర వారింట పుట్టేను. చెలికానివారింట కొన్నాళ్ళు పెరిగి. ఉప్పలపాటి వారింట పెద్దయి, కాకర్లపూడివారి మన్నన పొందేను. పూసపాటివారు బతిమాలుకొన్నారు గానీ వ్యక్తిగత కారణాల వల్ల దెంకాడ ప్రయాణం నేనే రద్దు చేసుకొన్నాను. నువు తెలివి తక్కువ తనంకొద్దీ తొందరపడి అనేసిన మాటలు మినహా మీ ఊరు నాకు చాలా నచ్చిందోయి. నన్ను చూసీ చూడగానే మీ గ్రామస్తులు నా ప్రత్యేకతని గుర్తించారు. నాకు సంతుష్టి అయిపోయింది. ఊరికి నువ్వే మోతుబరివన్నమాట. మరేం నీ

ఇంట్లోనే ఇంక నా మకాం. నీ లోగిలి విశాలంగానే వుంటుందిగదా. మరేంలేదు నేనీ గ్రామం వచ్చేసేనని తెలిస్తే నన్ను చూడ్డానికి జనం తండోప తండాలుగా వస్తారు.... నా వల్ల మీకు కీర్తి ప్రతిష్ఠ చొస్తాయి...." అన్నాది బొబ్బిలి.

చింతల చిన్నం నాయుడికి ఇంతంత కోపం రాలేదు. లేచి నిలబడి—

"ఈ ఊర్లో నా నొక్కడ్నే మోతుబర్నుండాలి.... నువ్వీయూర్లో వుండడానికి వీల్లేదు. అదీగాక గొప్పలు చెప్పుకునే నా కొడుకులంటే నాకు ఒళ్ళు మండి పోతాది. పో ముందు! మరో గడీసేపు నువ్విక్కడ గానుంటే నాను నిన్నయినా కరి సేస్తాను. నువ్వైనా నన్ను కరిసెయ్యాల. రగతాలు కారిపోతాయి. నా నసలే మా కాని మనిసిని. దుడ్డుకర్రగాని తీసేనంటే కాళ్ళు ఇరగ్గొట్టేస్తాను...." అంటూనే అతను రచ్చమీద కూర్చున్న ఒక వ్యక్తి చేతిలోంచి మూల కర్ర తీసుకున్నాడు.

బొబ్బిలి గుటకలు మింగింది. తోక దించేసింది.

"సరే భోజనం అయింతర్వాత వెళ్ళిపోతాన్లేవోయి. అదీగాక చీకటి పడిపోయింది గదా. పడుకొని లేచి...."

"భోజనవా గాడిద గుడ్డా. కాపలా కాస్తున్నావని భోజనం పెటాలా? వేటజేసి జంతువుని దెచ్చినావని భోజనం పెట్టాలా? తేరగా దొబ్బ తిండానికి ఇక్కడ మాం దండు కొచ్చింది. దొబ్బుకొచ్చిందీ ఏటీ నేను. కదలక పోతే ఈ కర్రెట్టి బడితె పూజ సేసీగల్ను." అంటూనే చిన్నం నాయుడు కర్ర ఎత్తాడు.

బొబ్బిలి పదిహేను అంగల్లో ఊరి పొలిమేర కూడా దాటిపోయింది.

ఔన్నత్యాన్ని గుర్తించి, గౌరవించే తరం అంతరించి పోతున్నదీ ప్రపంచకంలో ఎంత సేపూ ఈకుక్క ఇంటి కావలాకు పనికొస్తాదా? వేట జెయ్యడానికి పని కొస్తాదా? కోసేసి ఊరగాయ పెట్టుకుని దొబ్బ తిండానికి పనికొస్తుందా అనే ఆలోచిస్తారు గానీ మరో ఆలోచన లేదు. 'కుక్క కోసమే కుక్క!' అనే జ్ఞానం ఎప్పటికి కలుగుతుంది వీళ్ళకు? ఇలాంటి అన్యాయపు మనుషుల మధ్య నేను బతక లేను. ఇదికాదు నా స్థానం. నా లాంటి కుక్క ఫకీర్రాజు లాంటి ఉత్తముల దగ్గిర వుండాలి.

ఆయన లాంటి మనిషి, నాలాంటి కుక్క ఈ లోకంలో దుర్లభం దొరికితే నాకు మరో ఫకీర్రాజు దొరకొచ్చుగానీ, ఫకీర్రాజుకి మరో బొబ్బిలి దొరుకుతుందా? దొరకే దొరకదు! ఆకలొకటి దంచేస్తున్నాది. ఈ శాడిపెండిలో ఏ ఉడతో, ఎలకో దొరికితే కాలక్షేపం చేసి, తెల్లవారి బయలుదేరితే మధ్యాహ్నం భోజనాల వేళకి ఆలమంద చేరిపోవచ్చును. ఆరోగ్యం జాగర్తగా చూసుకోవాలి. ఫకీర్రాజు సాంగత్యమూ, చిట్టెమ్మ పలకరింపు, వంట్రాజు చేతి కమ్మదనమూ ఇంకోదగ్గర దొరుకుతాయా? ★

సమాప్తం

## ఏరో

పరుల కష్టనష్టాలు పట్టించుకోని వాడు 'జీరో'
పరులను కష్టపెట్టి సుఖించేవాడు 'నీరో'
పరులను సుఖపెట్టి తాను సుఖించేవాడు 'హీరో'

....మహేంద్ర

